RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 285 | శుక్రవారం 16 - 05 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## తెలంగాణలో సరస్వతి పుష్కరాలు ప్రారంభం



- సరస్వతి పుష్కరాలను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- కాళేశ్వరంలో త్రివేణీ సంగమంలో సరస్వతి పుష్కరాలు
- ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన
- 10 అడుగుల సరస్వతి దేవి విగ్రహం
  మే 26వ తేదీతో ముగియనున్నాయి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో త్రివేణీ సంగమంలో సరస్వతి పుష్కరాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు డి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, - మిగతా 2 లో

## రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

- ప్రజా సమస్యలను రేవంత్ పట్టించుకోవడం లేదు
- రేవంత్ హయాంలో అధికారులు జైలుకు కూడా వెళ్లే ప్రమాదం
- రేవంత్ రెడ్డి దుష్ప్రవర్తనతో తెలంగాణ ప్రభుత్వ అధికారులను సుప్రీంకోర్టు హెచ్చరించింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు





రేవంత్ ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ నిర్ణయాలతో అధికారులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలను రేవంత్ పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆరోపించారు.రేవంత్ హయాంలో అధికారులు జైలుకు కూడా వెళ్లే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి దుష్ప్రవర్తనతో తెలంగాణ ప్రభుత్వ అధికారులను సుప్రీంకోర్టు హెచ్చరించిందని - మిగతా 2 లో

## కాల్పుల విరమణను ఎవరు కోరుకున్నారో అందరికీ తెలుసు



- టెర్రరిజంపైనే పాక్‌తో చర్చలు
- ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణ ఒప్పందం గురించి మొదటిసారిగా స్పందించిన ఎస్ జైశంకర్
- 'అమెరికాతో వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి'
- పాక్‌తో కశ్మీర్ గురించి చర్చించాల్సిన ఏకైక విషయం పీవోకే

ఆపరేషన్ సిందూర్ తర్వాత కాల్పుల విరమణకు ఎవరు పిలుపునిచ్చారో అందరికీ స్పష్టంగా తెలుసని భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్? జైశంకర్ అన్నారు. పాకిస్థాన్‌తో చర్చలు కేవలం ద్వైపాక్షికంగానే జరుగుతాయని స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై మాత్రమే చర్చలు ఉంటాయని మరోసారి గుర్తు చేశారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశంలో జైశంకర్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

**'వారిని కచ్చితంగా అప్పగించాల్సిందే'**

'మేం ఆ దేశ మిలిటరీపై దాడి చేయలేదు.వారు జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు. మే 7న వెనక్కి తగ్గడానికి ఇష్టపడనివారు, మే 10న మాత్రం - మిగతా 2 లో

## అమెరికాకు భారత్ జీరో టారిఫ్‌ల ఆఫర్




వాణిజ్య ఒప్పందంపై భారత్-అమెరికా దేశాల మధ్య జోరుగా చర్చలు యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు

## యాదగిరిగుట్టను సందర్శించిన ప్రపంచ సుందరీమణులు

2లో



- యాదగిరిగుట్టను సందర్శించిన మిస్ వరల్డ్ పోటీదారుల బృందం
- మిస్ వరల్డ్ పోటీదారులకు ఘనస్వాగతం పలికిన అధికారులు
- యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న విదేశీ అతిథులు
- అఖండ దీపారాధనలో పాల్గొన్న సుందరీమణులు

## రూ.33 వేల కోట్ల పెట్టుబడులు 35 వేల మందికి ఉపాధి

- సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం
- వివిధ సంస్థల పెట్టుబడులకు సంబంధించి 19 ప్రాజెక్టులకు ఆమోదం
- 4,50,934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా



రాష్ట్రంలో దాదాపు రూ.33,000ల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 19 ప్రాజెక్టుల స్థాపనకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. వీటి ద్వారా దాదాపు 35,000ల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇప్పటి వరకూ జరిగిన 6 సమావేశాల్లో 76 ప్రాజెక్టుల ద్వారా రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. వీటి ద్వారా 4,50,934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ వర్గాల అంచనా. ఒప్పందాలు చేసుకున్న సంస్థల పనుల పురోగతిపై డాష్ బోర్డ్ ద్వారా పర్యవేక్షించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 6వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది.పెట్టుబడులకు ఆమోదం: ఈ భేటీలో అనకాపల్లి జిల్లా కుమరవరంలో డెక్కన్ ఫైన్ కెమికల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1560 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ సంస్థ ద్వారా 1800 మందికి - మిగతా 2 లో

## గొడవలు పెట్టుకోను... మా జోలికి వస్తే వదలను




- ఉత్తమ కార్యకర్తలతో లోకేశ్ సమావేశం
- పార్టీ కేడర్ ఎర్ర బుక్ గురించి అడుగుతున్నారని వెల్లడి
- వేధించిన వారి వివరాలు తమ వద్ద ఉన్నాయి
- 'మై టీడీపీ' పేరుతో నూతన యాప్‌ను విడుదల
  చేయనున్నట్లు లోకేశ్ ప్రకటించారు

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను గత ప్రభుత్వ హయాంలో ఇబ్బందులకు గురిచేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలు తరచూ 'రెడ్ బుక్' గురించి ప్రస్తావిస్తున్నారని గుర్తు చేస్తూ, తమ కార్యకర్తలను వేధించిన వారి వివరాలు తమ వద్ద ఉన్నాయని, వారిపై చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. "నేను ఎవరితోనూ అనవసరంగా గొడవలు పెట్టుకోను, కానీ మా జోలికి వస్తే మాత్రం సహించేది లేదు" అని లోకేశ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ

# అప్పుల రాష్ట్రంలో అందాల పోటీలా

ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలి

నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా ,యువజన సంఘాల నాయకుల అరెస్ట్

అరెస్టులను ఖండించిన ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు రాచకొండ సీత, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ మండల కార్యదర్శి ఆరే పుష్ప






**భువనగిరి ప్రతినిధి తెలంగాణ సేన న్యూస్, మే 15 :** అప్పుల రాష్ట్రంలో అందాల పోటీలు ఎలా నిర్వహిస్తారు అని మహిళా యువజన సంఘాలు ప్రశ్నించాయి. గురువారం యాదగిరిగుట్టలో అందాల పోటీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, నిరసన కార్యక్రమం చేపట్టారు. మహిళా, యువజన సంఘాల నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు.ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు రాచకొండ సీత, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు మండల కార్యదర్శి ఆరే పుష్ప, వార్త కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగందుల సిద్దులు, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్ అరెస్టులను ఖండిస్తూ, పోటీల నిర్వహణపై ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అప్పులు పుట్టలేదు ఖజానా ఖాళీ అని చెబుతున్న, రాష్ట్ర ముఖ్యమంత్రి అప్పుల రాష్ట్రంలో అందాల పోటీలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. అందాల పోటీలు నిర్వహించడమే కాకుండా ప్రసిద్ధ ప్రాంతాలను సందర్శించడానికి ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రజాధనం వలన రాష్ట్రం మరింత దివాలా తీసే ప్రమాదంలో ఉందని పేర్కొన్నారు.రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడానికి అప్పు పుట్టడం లేదని ప్రకటిస్తున్న ముఖ్యమంత్రి రూ .250 కోట్ల ఖర్చుచేసి అందాల పోటీలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు రామప్ప సందర్శనకు వెళ్లిన సుందరీ మణుల కు తెలంగాణ మహిళల చేత కాళ్లు కడిగించడం అంటే తెలంగాణ రాష్ట్ర ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టడమేనని విమర్శించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సందర్శించే సుందరీమణుల యాదగిరిగుట్ట చుట్టూ ఉన్న ప్రజల దుర్భర జీవితాలను చూపించాలని కోరారు.కార్పొరేట్ వ్యాపారస్తులు వ్యాపారాల కోసం ఈ అందాల పోటీ నిర్వహిస్తున్నారు . సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. అందాల పోటీలో మహిళలు కట్టుకునే చీర నుంచి ఉపయోగించే కాస్మోటిక్ ,చివరకు ఒంటిమీది గుడ్డలను వ్యాపార వస్తువులుగా స్త్రీని ఉపయోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ 72 వ అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తమ్మడి మాధవి, గడ్డం పద్మ ,సుంకె సుగుణ, తమ్మడి ఉమా, మునికుంట్ల నరసమ్మ ,విద్యార్థి యువజన సంఘాల నాయకులు రాచకొండ ఉదయ్, చిరుబోయిన కృష్ణ, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సుందరాంగుల మనసు దోచుకున్న భూదాన్ పోచంపల్లి

పోచంపల్లి ఇక్కత్ చీరలు, ఇక్కత్ వస్త్రాలతో మరో ప్రపంచంలో విహరించిన సుందరాంగులు.

ఆకట్టుకున్న ఇక్కత్ చీరల ప్రక్రియ, డిజైన్ లు

అపూర్వ స్వాగతాని కి అబ్బురపడిన అందగత్తెలు.

రుంజా సంగీతానికి, ఫాషన్ షో సంగీతానికి మైమరచి లయబద్ధంగా నర్తించిన సుందరీమణు లు.





**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,మే 15 :** ప్రపంచ సిల్క్ సిటీగా, సాంస్కృతిక వారసత్వం, ఇక్కత్ చీరల నేతకు ప్రసిద్ధి గాంచిన భూదాన్ పోచంపల్లి అంతర్జాతీయ సుందరీమణుల మన్ననలు పొందింది.గురువారం ఆఫ్రికా ఖండం నుంచి వచ్చిన 25 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు భూదాన్ పోచారం పల్లి గ్రామాన్ని సందర్శించి, పోచంపల్లి చీర ల తయారీ,డిజైన్,అద్దకం ఇక్కత్ వస్త్రాలను చూసి అబ్బురపడ్డారు.అంతేకాక రుంజా వాయిద్యం, సంస్కృతి,సాంప్రదాయ నాదస్వర ,కోలాటాల స్వాగతంతో మైమరచిపోయారు . సిందూరం, సంగీతం, చేతినేతల మధ్య కళాత్మకమైన ఈ సందర్శనం అతిథుల హృదయాలను రంజింపజేసింది.గ్రామ చేనేత పార్క్ ప్రవేశద్వారం వద్దే స్థానికులు సంప్రదాయ వస్త్రాలతో కంటెస్టెంట్లకు స్వాగతం పలికారు. సిందూరం నుదుట దిద్ది, పువ్వుల మాలలు అందిస్తూ "పోచంపల్లికి హృదయపూర్వక స్వాగతం" అంటూ అందగత్తెలకు హృదయాలను హత్తుకునేలా ఆత్మీయ స్వాగతం పలికారు. పోచంపల్లి చేనేత టూరిజం పార్క్ ప్రవేశ దారం వద్ద ఫోటోలకు ఫోజులిస్తూ" తెలంగాణ జరూర్ అనా" అంటూ నినదించారు.ఇక్కత్ చీరల తయారీని చూసి వీరు అబ్బురపడ్డారు.ప్రత్యేకమైన ఇక్కత్ చీరల తయారీ విధానాన్ని స్థానిక పార్కులోపరిశీలించిన అతిథులు, నూలు వడకడం నుంచి రంగులు చొప్పించే క్లిష్టమైన ప్రక్రియలను చూసి ఆశ్చర్యచకితులయ్యారు. "ఒక్క చీరకు వారాలు తీసుకునే శ్రమ, డిజైన్ల సృజనాత్మకత కంటెస్టెంట్ లను మనస్సును హత్తుకుంది. చీరలపై భిన్న డిజైన్లను గమనించిన అతిథులు, కొందరు స్వయంగా రాట్నంతో నూలు వడికే ప్రయత్నం చేశారు.అంతేకాక చీరలను పట్టుకొని చూసి పరవసించారు. చేనేత టూరిజం పార్కు లో స్థానిక కళాకారులు ప్రదర్శించిన రుంజా కిన్నెర,వాయిద్యాల మధుర సంగీతం అందగత్తెలను మంత్రముగ్ధుల్ని చేసింది. కొందరు కంటెస్టెంట్ లు స్వయంగా రుంజా వాయించగా, మరికొందరు సంగీథానికి లయబద్ధంగా నాట్యం చేశారు. చేనేత పార్కులో ఏర్పాటు చేసిన మెహింది స్టాల్ వద్ద చేతులకు మెహందీ వేయించుకొన్నారు.సందర్శన కంటెస్టెంట్ లు స్థానిక కళాకారుల నుంచి మెహందీ టాటూలు వేయించుకున్నారు. అరి చేతులపై నెమలి సోయగం, నాజూకైన నక్షత్రాలు, పువ్వుల డిజైన్లతో మురిసిపోయిన బ్యూటీలు ఫోటో సెషన్లకు పోజ్ ఇచ్చారు. రాట్నం తో నూలు వడికే విధానం ను సుందరీమణులు పరిశీలించారు.కొంత మంది స్వయంగా రాట్నం ఒడికి మురిసిపోయారు.పోచంపల్లి చేనేతగ్రామీణ పార్కు ఆవరణలో ఏర్పాటుచేసిన పోచంపల్లి, వెంకటగిరి ,గొల్లభామ, నారాయణపేట, వస్త్రాల ప్రదర్శన ను సందర్శించారు.చివరగా యాంపి థియేటర్లో భూదాన్ పోచంపల్లి ప్రస్థానం, హ్యాండ్లూమ్‌పై ప్రత్యేక వీడియోను మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లకు ప్రదర్శించారు. జిల్లా యంత్రాంగం ప్రతి క్షణాన్ని అందగత్తెలు ఆస్వాదించేలా చక్కని ఏర్పాట్లు చేసింది.మిస్ వరల్డ్ కంటెస్టెంట్ ల రూరల్ టూర్ నిర్వహించడంలో ప్రభుత్వ ఉద్దేశాన్ని అర్థం చేసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా యంత్రాంగం స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం, సమన్వయంతో జిల్లా కలెక్టర్ ఎం హనుమంత రావు నేతృత్వంలో పోచంపల్లి గ్రామ చేనేత పార్కులోఅందాల భామల కోసం చక్కని ఏర్పాట్లు చేశారు.చేనేత పార్క్ కు ప్రపంచానికి పరిచయం చేసేలా వరల్డ్ టూరిజం లో ప్రత్యేక గుర్తింపు దక్కేలా చక్కగా ప్రమోట్ చేశారు.3 గంటలకు పైగా సాగిన కార్యక్రమంలో స్థానిక కళాకారులు వాయిద్యాలు, మెహందీ, చేనేత వస్త్రాల ప్రాధాన్యం, తయారీ, ఇక్కత్ చీరల ప్రత్యేక గుర్తింపును తెలియజేస్తూ స్థానిక సంస్కృతితో కంటెస్టెంట్ లను పూర్తిగా మమేకం అయ్యేలా చేశారు. ప్రతి క్షణాన్ని అందగత్తెలు ఆస్వాదించేలా కార్యక్రమాలను ప్లాన్ చేసారు.చివరలో అందగత్తెలకే అసూయపుట్టేలా నిర్వహించిన ఫ్యాషన్ షో పోచంపల్లి సందర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ప్రపంచ అందగత్తెలే అచ్చెరువు పొందేలా అసూయ పుట్టేలా భారతీయ నారిమణుల ఇక్కత్ చీరల ఫ్యాషన్ షో అద్భుతం గా సాగింది.సంప్రదాయం ఉట్టిపడేలా ధరించిన చేనేత, ఇక్కత్ వస్త్రాలతో ఆత్మవిశ్వాసం నింపుకున్న యువతులు యాంపి థియేటర్ వేదికగా జోష్ నింపారు.షో జరుగుతున్నంత సేపు ప్రపంచ అందగత్తెలు కళ్ళార్పకుండా చూస్తూ చప్పట్లు, కేరింతలతో ప్రోత్సహించారు. షో చివరలో ఫ్యాషన్ షో లో పాల్గొన్న యువతులను మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లు కలసి అభినందించారు. స్థానికులు ఈ షో ను ఆసక్తిగా తిలకించారు. ఈ ఫ్యాషన్ షో స్థానికులకే కాదు.. అందగత్తెలకు సరికొత్త అనుభూతి మిగిల్చింది. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ పోచంపల్లి ఇక్కత్ చీరల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఇక్కత్ అనేది ఒక బ్రాండ్ నూలు ఉడకబెట్టడం,వడకడం,రంగుల అద్దకం వంటి టెక్నాలజీ ఎక్కడ లేనివిధంగా పోచంపల్లి లోనే ఉంటుందని తెలిపారు .పోచంపల్లి చేనేత చీరలు పూర్తిగా చేతితో మగ్గంపై ఎన్నో సంవత్సరాల నుండి చేస్తున్న సంప్రదాయ కల అని, ఎంతో మంది మహిళలు ఇక్కత్ చీరల ద్వారా జీవనం పొందుతున్నారని తెలిపారు.పోచంపల్లి చీరల డిజైన్ కూడా ఒక ప్రత్యేకత సంతరించుకుందని, భూదానోద్యమంతో భూదాన్ పోచంపల్లి ప్రసిద్ధి పొందగా, పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు ఎంతో గుర్తింపు పొందాయని ,2021లో ఉత్తమ పర్యాటక గ్రామంగా ప్రపంచ ఖ్యాతి పొందినదాని తెలిపారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కార్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని శతాబ్దాల నుండి పోచపల్లిలో చీరలు నేస్తున్నారని, ఎంతోమంది ఉపాధి పొందుతున్నారని ,పోచంపల్లి చీరల ప్రక్రియ విశేషమైన అద్భుతమైన ప్రక్రియ అని,పోచంపల్లికి యునెస్కో గుర్తింపు రావడం ఆశా మాషీ కాదని అన్నారు.స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కొర్రా లక్ష్మి, రాచకొండ సిపి సుధీర్ బాబు, డిసిపి అక్షన్ష్ యాదవ్, పోచంపల్లి టూరిజం పార్క్ ఎండి ఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

మే 20 సమ్మె జయప్రదం కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ

ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ లకు 10 సంవత్సరాల జైలు శిక్ష , ఏడు లక్షల జరిమానా విధించే బి ఎల్ ఎస్ 106(1)(2) సెక్షన్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

యూనియన్ కేంద్ర కమిటి సభ్యులు కల్లూరి మల్లేశం



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 15 :** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఏఐఆర్ టి డబ్ల్యూఎఫ్ -సిఐటియు కేంద్ర కమిటీ సభ్యులు కల్లూరి మల్లేష్ మల్లేశం డిమాండ్ చేశారు.మే 20 న జరిగే జాతీయ కార్మిక సమ్మెలో ట్రాన్స్ పోర్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు.గురువారం రోజున చౌటుప్పల్ మండలం మల్కాపురంలో ట్రాన్స్ పోర్ట్ యూనియన్ ఆధ్వర్యంలో మల్కాపురం గ్రామంలోని దేవుని గుడి నుంచి ఇండస్ట్రియల్ పార్క్ మీదుగా పారిశ్రామిక ప్రాంతంలో ట్రాక్టర్స్ తో , మినీ గూడ్స్ తో మే 20 సమ్మె జయప్రదం చేయాలని ,లేబర్ కోడ్ లు రద్దు చేయాలని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ట్రాక్టర్ ర్యాలీని ట్రాన్స్ పోర్ట్ యూనియన్ కేంద్ర కమిటీ సభ్యులు కల్లూరి మల్లేశం , యూనియన్ జిల్లా అధ్యక్షులు యండి పాషా తో కలిసి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది.సందర్భంగా కల్లూరి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్ అనుకూల విధానాలు అమలుచేస్తున్నదని విమర్శించారు.29 కార్మిక చట్టాలను రద్దు చేసి మోడీ కార్మిక వ్యతిరేక విధానాలు అమలుచేస్తున్నాడని ,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియుతో పాటు జాతీయ కార్మిక సంఘాలు , స్వతంత్ర ఫెడరేషన్ లు ,రాష్ట్ర వ్యాపిత కార్మిక సంఘాలు మే20 జాతీయ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.10 సంవత్సరాలు జైలు శిక్ష , ఏడు లక్షల జరిమానా ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు కఠినంగా శిక్ష విధించే భారత న్యాయ సంహిత సెక్షన్ 106(1)(2) ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.డ్రైవర్ ల లైసెన్స్ లు , వాహన రిజిస్ట్రేషన్ లను సైతం నూతన మోటార్ వాహన చట్టం -2019 ప్రకారం ప్రైవేట్ ఏజెన్సీ లకు ఇస్తారని ,అధిక ఫైన్ లు వేస్తారని డ్రైవర్ లకు నష్టం చేసే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ చట్టం రద్దు అయ్యేవరకు జరగబోయే పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని మే 20 సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ యూనియన్ ( సిఐటియు )జిల్లా అధ్యక్షులు యండి పాషా , నాయకులు బత్తుల దాసు,శ్రీనివాస్ రెడ్డి ఎస్డీ ఉమర్,రమేష్ ,బాలరాజు అందోల్ మాత ట్రాక్టర్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ,కార్యదర్శులు స్వామి గౌడ్ , జావీద్,నాయకులు దేవయ్య ,సుంకరి రమేష్ గౌడ్ , కృష్ణ , మధుసూదన్ రెడ్డి , లింగస్వామి,శ్రీనివాస్ రెడ్డి , వెంకట్ రెడ్డి , సంజీవరెడ్డి , మీసాల రవి , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మశాలలకు ఎమ్మెల్యే కుంభం కృషి తో గత వైభవం

గుర్తింపు పొందిన ప్రముఖ వ్యాపారులు నూతన పాలకవర్గంగా ప్రమాణ స్వీకారం

చారిత్రాత్మకమైన వ్యాపార వాణిజ్య కేంద్రముగా ప్రసిద్ధికెక్కినది , పోత్నక్ ,అవేస్ చిస్తీ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 15 :** మహాలక్ష్మి ధర్మశాల ను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో, గత వైభవం తీసుకువస్తాం అని, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవెస్ చిస్తి,పిసిసి ప్రధాన కార్యదర్శి పోతున్న ప్రమోద్ కుమార్ ప్రకటించారు.గురువారం పట్టణంలోని గంజ్ వర్తక సంఘం ఆధ్వర్యంలోని శ్రీ మహాలక్ష్మి ధర్మశాల నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం చేశారు .దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో వెంకటేశం , ఇన్ స్పెక్టర్ లక్ష్మి ఆధ్వర్యంలో మంచికంటి కృష్ణమూర్తి చైర్మన్ గా, ధర్మకర్తలుగా బెలదె ఆనంద్, జూలూరు కృష్ణమూర్తి, కుక్కడం సంతోష్ ,రంగా పద్మావతి ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ హాజరయ్యారు..పట్టణ నడిబొడ్డున అందరికీ అనువుగా ఎంతో విలువైన స్థలం ప్రాంతంలో వాణిజ్యం చేయడానికి ఎంతో అనుకూల మైందని, వ్యాపార వాణిజ్యంలో పూర్వీకుల ఆశయాలకు అనుగుణంగా మహాలక్ష్మి ధర్మశాల పునర్ వైభవం తీసుకురావడం కోసం. ఎమ్మెల్యే సహకారంతో ప్రత్యేకంగా గుర్తించి కమిటీ వేసి, అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. గంజి వ్యాపారస్తులను వర్తకులను రైతులను.,ఆర్యవైశ్యులను అభివృద్ధి చేయడం కోసమే ఒక్క ఆధ్యాత్మిక వ్యాపారవేత క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మంచు కంటి కృష్ణమూర్తి చైర్మన్ గా నియమించి డైరెక్టర్లను కూడా ఆధ్యాత్మిక భావం కలిగిన యువకులతో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ మాట్లాడుతూ మా కుటుంబానికి గంజ్ మార్కెట్ వర్తకంలో వ్యాపారంలో ధర్మశాల అభివృద్ధిలో మా పూర్వీకుల నుంచి ఇప్పటి వరకు మేము బాధ్యత పరంగా ఉన్నామని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ధర్మశాల ను అభివృద్ధి చేయడం కోసం కమిటీని వేయించడం జరిగింది అని తెలిపారు. ప్రభుత్వపరంగా స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేయడం హర్షించదగిన విషయం అన్నారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ , జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు మార్త వెంకటేశం, మాజీ అధ్యక్షులు నాగభూషణం, రాచమల్ల రమేష్ ,పసుపు నూరి మనోహర్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రంగా కృష్ణమూర్తి ,ప్రముఖ వ్యాపారవేత దిడ్డిగాడి నర్సింగరావు ,సామాజిక కార్యకర్తలు రోటరీ సంఘం పట్టణ అధ్యక్షులు కరిపె నర్సింగరావు ,మాటూరి బాలేశ్వర్ ,సొల్లేటి గోవర్ధన చారి, పట్కరి సత్యనారాయణ, జిల్లా పుండరీకం, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు కైరం కొండ వెంకటేశం, వడిచర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్ ,పడిగెల రేణుక ప్రదీప్, పిట్టల బాలరాజ్, కొత్త లక్ష్మీనరసింహస్వామి, చల్లగురుగుల రఘుబాబు, మంగ ప్రవీణ్ ,కమ్మ వెంకటేశం, పంతులు జగదీశ్వర్ శర్మ, రంగ అమర్ ,డాకురి ప్రకాష్, పాలడుగు శేఖర్, గుర్రాల శ్రీనివాస్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ,ఎర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దహగాం గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం పై అవగాహన





**తానూర్,మే 15 (తెలంగాణ సేన ) :** తానూర్ మండలంలోని దహగాం గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కారక్రమాన్ని ఏరువాక కేంద్ర ముధోల్ ఆద్వర్యంలో నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త నర్సయ్య,అధిపతి వ్యవసాయ పరిశోధన స్థానం,మరియు ఏరువాక కేంద్రం ముధోల్ మాట్లాడుతూ పంట మార్పిడి వలన కలిగే లాభాలను వివరించారు.పంటల ద్వారా ఆదాయాన్ని ఎలా పొందాలో రైతులకు తెలిపారు,డా, కే.విజయ్ కుమార్ శాస్త్రవేత్త,వ్యవసాయ పరిశోధనస్థానం ముధోల్ వివిధ పంటలలో అవసరమైన రసాయనాల వినియోగం వలన పంట శాతం పెరిగి భూమీని అధిక రసాయనాల నుంచి కాపాడుకోవచ్చని రైతులకు సూచించారు,అదేవిధంగా సాగు నీటిని ఆదా చేయటం వలన భూమిలో నీటి లోటు రాబోయే రోజులలో రాకుండా చేసుకోవచ్చని వివరించడం జరిగింది,డాక్టర్ కార్తిక్ శాస్త్రవేత్త,ఏరువాక కేంద్రం ముధోల్ చెట్లు పెంచడం వలన పర్యవరణానికి కలిగే మేలు గురించి రైతులకు తెలపడం జరిగింది,ఏవో మనీషా మాట్లాడుతూ రైతులు విత్తనాలు,రసాయనాల కొనుగోలు చేసిన రశీదులను భద్రపరచుకోవాలని తెలిపారు.రసీదు భద్రపరచడం వలన పంటనష్టపోయే స్థితిలో నష్ట పరిహారాన్ని పొందడం గురించి వివరించారు, అనంతరం ఎఇఒ సిరాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా పొందే గుర్తింపు కార్డ్ గురించి వివరించారు,ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ నాగోరావు,ఎఇఓ సంఘావి,రైతులు,పాల్గొన్నారు.

# బాసరలో కేంద్రీయ విద్యాలయ నిర్మాణం కోసం స్థలం, తాత్కాలిక భవన పరిశీలన



**నిర్మల్ / బాసర / మే 15 ( తెలంగాణ సేన న్యూస్ ) జిల్లా ప్రతినిధి :** ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించాలన్న ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్. బాసర సరస్వతి అమ్మవారి సన్నిధిలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆ దశగా ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగానే గురువారం కేంద్రీయ విశ్వవిద్యాలయాల డిప్యూటీ కమిషనర్ డాక్టర్ మంజునాథ్ భవన నిర్మాణం కోసం స్థలం, ప్రస్తుతం విద్యాలయం ప్రారంభం కోసం తాత్కాలిక భవనాన్ని పరిశీలించారు. ఉదయం నుండి రెండు మూడు గంటల పాటు డిప్యూటీ కమిషనర్, ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ లు బాసరలో ఇదే పనుల్లో నిమగ్నమయ్యారు. త్రిబుల్ ఐటీ సమీపంలో తాత్కాలిక భవనంతో పాటు, అదేవిధంగా బాసర గోదావరి నదికి వెళ్లే దారిలో మరో భవనాన్ని పరిశీలించారు. స్థలాన్ని పరిశీలించి అధికారులు పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు సౌకర్యంగా ఉండే తాత్కాలిక భవనం, అనువైన స్థలం కావాలని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ విషయంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సానుకూలంగా స్పందించారు. అనంతరం అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. అందరి సహకారంతో త్వరలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. డిప్యూటీ కమిషనర్ తో పాటు, అసిస్టెంట్ కమిషనర్ అనురాధ, నిర్మల్ ఆర్. డి. వో, రత్నమాల, జిల్లా విద్యాశాఖ అధికారి రామరావ్, బాసర తహసిల్దార్ పవన్ చంద్ర, మాజీ జెడ్పిటిసిలు వసంత రమేష్, మాజీ ఎంపీపీ విశ్వనాథ పటేల్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సతీశ్వర్ రావ్, మండల అధ్యక్షులు సాయినాథ్ పటేల్, నాయకులు ప్రతాప్ రావ్, శివాజీ, ముధోల్ మండల నాయకులు ఉన్నారు.

# బోరిగాం ఘటనలో దళితుల పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..




**ముధోల్/మే 15/తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్ :మండలంలోని బోరిగాం గ్రామంలో జరిగిన ఘటనలో దళితుల పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని నాగార్జున నగర్ లో దళిత సంఘాల నాయకులు,బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.బోరిగాం గ్రామంలో బుద్ధ విగ్రహం ను అధికారులు తొలగించటం సరికాదని అన్నారు. వేంటనే అదే స్థలంలో బుద్ధ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దాడిలో గాయపడ్డ మహిళలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని వారు కోరారు.ఈఘటనలో అరెస్టు అయిన దళితులను వెంటనే విడుదల చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సమతా సైనిక్ దళ్ ఉపాధ్యక్షుడు నారాయణ వాగ్మరే,భీంఆర్మీ నిర్మల్ జిల్లా మాజీ అధ్యక్షుడు హౌజేకర్ ప్రకాష్,సమతా సైనిక్ దళ్ ముధోల్ మండల అధ్యక్షుడు విశ్వంబర్,నాయకులు శ్రావణ్, శంకర్, గంగాధర్, కిర్తిరత్న, రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

# ములుగు మండల కేంద్రంలో లో బీజేపీ నాయకుల సమావేశం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా ములుగు మండలకేంద్రంలో గురువారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన బీజేపీ క్రియాశీల కార్యకర్తల, నూతన కమిటీ ఏర్పాటు సమావేషానికి ముఖ్యఅతిధిగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విమానం దిగి వస్తుంటే వివిధ దేశాల ప్రెసిడెంట్లు కాళ్లకు సాష్టాంగ నమస్కారం చేస్తున్నారని మోదీని కొనియాడారు, ఆయన నాయకత్వంలో పనిచేస్తున్న మనం భాజపా కోసం పులుల మాదిరిగా పనిచేయాలని సూచించారు,సోషల్ మీడియాను శత్రువులను విధ్వంసం చేయడానికి మాత్రమే వాడాలని సూచించారు. రాబోయే ఇరవై సంవత్సరాల వరకు మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని కాంగ్రెస్ కార్యకర్తలే అంటున్నారని ఎద్దేవాచేశారు. ములుగు మండలంలో నిజాం, నైజం సర్కరు నడుస్తుందని, బిఆరెస్ పార్టీలో వయస్సు అయిపోయినవారు, మన మతానికి విరుద్ధంగా పనిచేసేవారు ఇక్కడున్నారని ఘాటువాక్యాలు చేశారు. పార్టీలో పదవులు శాశ్వతం కావని, పదవి అంటే బాధ్యతాని అన్నారు. ఐక్యమత్యంతో పనిచేస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయం మనదేనని భాజపా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి శశిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏళ్ళు రామ్ రెడ్డి, జిల్లా ప్రభారీ భూమన్న, మెదక్ పార్లమెంట్ కొకన్వీనర్ నలగామ శ్రీనివాస్, ములుగు మండల అధ్యక్షుడు కె లక్ష్మణ్ గౌడ్, వర్గల్ మండల బీజేపీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,జిల్లా మహిళా మోర్చా జీ ఎస్ కట్టా భాగ్యలక్ష్మి, మండల ప్రభారీ వెంకటరమణ, పల్లె రమేష్ యాదవ్, భాజాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని :మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌లిఅన్నారు





**తెలంగాణ సేన న్యూస్ గురువారం 15 :** సంగారెడ్డి జిల్లా అందోల్ పుల్కల్ మండలాల్లో అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు.వడ్ల కొనుగోలు విషయంలో ప్రభుత్వం మరియు అధికారుల మధ్య సరైన ప్రణాళిక లేక అకాల వర్షానికి రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నేల రోజులైన ధాన్యం కొనని పరిస్థితి దాపరించడం చాలా దారుణమన్నారు.ఎక్కడ చూసిన ధాన్యం సంచులు వర్షపు నీటిలో తడిసిపోవడం చాలా దారుణమన్నారు.లారీలు సకాలంలో రాకపోవడం వలన రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని మొలకలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వరి దిగుబడికి అనుగుణంగా ప్రభుత్వం ప్రణాళికలు వేయకపోవడం అధికారులు మొద్దు నిద్ర విడకపోవడం సరిపోయిందన్నారు.స్థానిక మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులతో రివ్యూ చేసి కల్లాల్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు.కాంక్రీట్ కాలువల పేరుతో క్రాప్ హాలీడే ప్రకటించి రైతులను నష్టపర్చడమే కాకుండా శ్రమించి పండించిన ధాన్యం ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకపోవడం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం గాలికోదిలేసిందని క్రాంతి కిరణ్ ఆరోపించారు.

## ఉపాధ్యాయులు పోక్సో చట్టం గురించి తెలుసుకోవాలి




**నిర్మల్ /మే 15.తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ జడ్జి రాధిక గురువారం రోజు చాణక్య పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ తరగతులను పరిశీలించి, ఉపాధ్యాయులకు పోక్సో చట్టం గురించి మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సమాజ శ్రేయస్సు కోసం, విద్యార్థినుల భవిష్యత్తు కోసం పోక్సో చట్టం గురించి తెలుసుకోవాలని, ఉపాధ్యాయులకు పోక్సో చట్టం గురించి, చట్టం లోని పలు సెక్షన్స్ గురించి, శిక్షల గురించి వివరించారు.విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సంఘటనల గురించి వివరిస్తూ, విధ్యార్థినులను అప్రమత్తం చేయాలని, వాటి బారి నుండి ఎలా తప్పించుకోవాలో ఆమె వివరించారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయినిలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అన్ని విష యాలు వివరించి, విధ్యార్థినులను చైతన్యవంతులను చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సి ఎంఓయన్ ప్రవీణ్ కుమార్,కోర్స్ ఇంచార్జి యన్ విద్యాసాగర్, డిఆర్‌పిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెవెన్యూ రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ /.మే15/తెలంగాణసేనన్యూస్ :** రెవెన్యూ రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలాల్లో పెండింగ్‌లో ఉన్న భూసమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అటవీశాఖతో ఉన్న భూ వివాదాలపై రెవెన్యూ, అటవీశాఖల అధికారులు కలిసి సర్వే చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి మండలానికి సంబంధించిన భూముల వివరాలతో సమగ్ర ప్రొఫైల్ తయారు చేయాలని, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న కుంటాల మండలంలో ప్రస్తుతం ఉన్న భూ సమస్యల పరిష్కార దశలను కలెక్టర్ అధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేతుల మీదుగా అనంతరావుపల్లి గ్రామం యాదమ్మ మరియు దామానమైన లలిత వారికి కల్యాణ లక్ష్మి చెక్కు అందజేశారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ సుక్కందర్ రెడ్డి,నాయకులు దామనమైన మల్లేశం యాదవ్, బైరం రమేష్,దార మల్లేశం, దావుగారి రామారావు, దావుగారి కిషన్, బైరం నర్సింలు, దామానమైన నర్సింలు, మంకిడి ప్రభాకర్, తుమ్మ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది వేణుమాధవ్ అకాల మృతి

### సంతాపం తెలిపిన జడ్జిలు న్యాయవాదులు



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేనా న్యూస్, మే 15 :** న్యాయవాది పొన్నం వేణు మాదవ్ అకాల మృతికి జడ్జిలు, న్యాయవాదులు సంతాపం తెలిపారు. జిల్లా ప్రిన్సిపల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జయరాజు, డిఎల్ఎస్ కార్యదర్శి మాధవి లత ,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఉషారాణి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి కుమార్ , న్యాయవాదులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గురువారం భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ హాలులో మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో అనేకమంది పేదలకు, వివిధ వర్గాల ప్రజలకు, చట్టపరంగా న్యాయం కోసం పెద్ద ఎత్తున కృషి చేశారని అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో బుధవారం అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలి మరణించడం అందరిని కలిచి వేసిందని తెలిపారు. కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తూ, అన్ని విధాలుగా ఆదుకోవాలని సందర్భంగా కోరారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గోద వెంకటేశ్వర్లు, పాశం శ్రీదర్, బబ్బురి హరినాద్, ఎం.చంద్రశేఖర్ రెడ్డి, ఎస్. జంగారెడ్డి , చేగూరి ఐలయ్య , సిహెచ్. సిద్ధిరాములు , శారధ , నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గంగారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడి బరిలో పెనుక పురుషోత్తం



**గంగారం తెలంగాణ సేన :** కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంస్థగత ఎన్నికలలో గంగారం కాంగ్రెస్ అధ్యక్షుడిగా పెనుక పురుషోత్తం కు అవకాశం కల్పించాలని కోరుతూ నేడు మండల కేంద్రం లో నిర్వహించిన పార్టీ సంస్థాగత కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు అయిన రవళి రెడ్డి లకు పెనుక పురుషోత్తం నామినేషన్ పత్రాన్ని అందజేశారు. పెనుక పురుషోత్తం 2008 నుండి 2010వరకు పూనుగొండ్ల గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి గా 2010 నుండి 2013 గ్రామ కమిటీ అధ్యక్షులుగా, మరియు ఉమ్మడి కొత్తగూడ మండలానికి నెంబర్ గా , 2013 నుండి 2014 వరకు వరంగల్ ఉమ్మడి యూత్ కాంగ్రెస్ నెంబర్ గా, ,మరియు 2014 నుండి 2019 వరకు ఎస్టి సెల్ అధ్యక్షులు మరియు ఎన్ ఎస్ యూ అధ్యక్షులుగా 2019 నుండి గంగారం మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేసి నియోజకవరం కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసినట్లు గా మారిన రాజకీయ పరిణామాలకు దీటుగా కాంగ్రెస్ పార్టీ కి అనుబంధగానే ఉంటూ పార్టీ లో క్రియాశీలంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పార్టీ కి విదేయుడిగా ఉంటూ

**ప్రస్తుతం గంగారం వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు...**

ప్రస్తుతం పార్టీ నిర్వహిస్తున్న సంస్థగత ఎన్నికలలో భాగంగా తన నామినేషన్ ను పార్టీ పరిగణనలోకి తీసుకుని,అవకాశం ఇస్తే ఎల్లపుడూ పార్టీ కి కట్టుబడి ఉంటానని ఆయన పేర్కొన్నారు ఏది ఏమైనా నికార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయినా పెనుక పురుషోత్తం కు అధిష్ఠానం అవకాశం కల్పిస్తుందా లేదా అనేది వేచి చూడాలి మరి.

## రెడ్డి మహిళ పరపతి సంఘం భూమి పూజ చేసిన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



**తెలంగాణ సేన న్యూస్ :** నర్సంపేట పట్టణంలోని రెడ్డి మహిళా పరపతి సంఘం భావన నిర్మాణం కొరకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి భూమి పూజ చేశారు,పరపతి సంఘం లావాదేవీల సమావేశంలో వారు మాట్లాడుతూ కుటుంబాలు ఆర్థిక పరిపుష్టిత పొందాలంటే మహిళలు చైతన్యవంతులు అవడంతో పాటు పరిశ్రమలను స్థాపించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డోనాల్డ్ ట్రంప్ మధ్యత్వం వెనుక అంతర్యమేంటి..?

### డోనాల్డ్ ట్రంప్ మధ్యత్వం వెనుక అంతర్యమేంటి..?

### వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863

**నిర్మల్/మే 15/తెలంగాణ సేన న్యూస్ :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పెద్దన్న పాత్ర పోషిస్తూ వ్యాపారం చేసుకునేందుకు, భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ చేసి, ఇరుదేశాల లో వాణిజ్య ఒప్పందాలు చేసుకొని వ్యాపారం చేసుకునే విధంగా ట్రంప్ కుట్ర జరిగిందని చెప్పాలి. ఉగ్రవాదులను ఏరువేతలో భారత్ చేస్తున్న యుద్ధం ఒక ఎత్తు అయితే అదే ఉగ్రవాదులతో కలిసి భారత్ పౌరులను చంపుతున్న పాకిస్తానీ వెనకేసుకుంటూ వ్యాపారం కోసం ఇరుదేశాలు శాంతియుతంగా చర్చలు జరపాలని ఒత్తిడి తేవడం సరైనదేనా.. అణ్వాయుధాలు కలిగిన ఈ యుద్ధం జరుగుతే లక్ష మంది చనిపోతారని ట్రంప్ బెదిరింపులకు దిగడమే అవుతుంది.భారత్ లో 142 కోట్ల భారతీయుల మనోభావాలను దెబ్బతీశారు అని చెప్పాలి. డోనాల్డ్ ట్రంప్ మధ్యత్వాన్ని (అత్యంత ప్రమాదకరమని) భారత ప్రజలు తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. భారత పౌరులను ( హిందువులను) పాకిస్తాన్ ఉగ్రవాదుల టార్గెట్, మరి భారత్ మాత్రం ఉగ్రవాదాన్ని మాత్రమే మట్టు పెడుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ముందుకు వెళుతున్న సందర్భంలో పెద్దన్న పాత్ర పోషించే దేశాలు ఈమధ్య వ్యాపారం కోసం యుద్ధాన్ని ఆపడం వెనుక ఇంత పెద్ద రహస్యం ఉందని ఊహించాల్సిందే, ఇప్పటికే అమెరికాపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌలికంగా తీసుకుంటున్న విదేశీ విధాన నిర్ణయాలపై తీవ్ర స్థాయిలో దేశంలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. భారతదేశ సైనికుల త్యాగాల పట్ల గౌరవం లేకపోవడం విదేశీ ఒత్తిడిలకు లొంగిపోయిన తీరుపై మోడీ ప్రభుత్వాన్ని భారత పౌరులు విమర్శిస్తున్నారు. ఇరుదేశాలు అణు ఆయుధాలు కలిగిన దేశాలు కావడం పట్ల తీవ్రస్థాయిలో యుద్ధం జరిగితే లక్ష మంది చనిపోతారని ట్రంపు భయాందోళనకు గురైయే విధంగా వ్యాఖ్యానించడం వెనుక ఆయన వాణిజ్య వ్యాపారమే ప్రధాన పాత్ర ఉందని చెప్పాలి. భారత్ అంతర్గత విషయాలలో డోనాల్డ్ ట్రంపు తలదురుచడం వెనుక అంతర్యమేంటి..! 1000 సంవత్సరాల సమస్యను పరిష్కరిస్తానంటూ పిల్లి కూతలు కూయడం, భారతీయులు జీర్ణించుకోలేకపోతున్నారు. అమెరికా పెద్దన్న పాత్ర సహజంగానే అనుమానాలకు తావిస్తుందని, ట్రంప్ ను ఊరికినే నమ్మొద్దని ఇతర దేశాలు కూడా వాపోతున్న సందర్భం లేకపోలేదు. కాశ్మీర్ సమస్య సైతం అమెరికా జోక్యం చేసుకోవడం, పాకిస్తాన్ కి మరోపక్షంగా సపోర్ట్ చేసినట్లే, ఇరు దేశాలలో తమ వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించడం గమనార్హం. ఇప్పటికైనా విదేశీ ఒత్తిళ్లకు లొంగిపోయిన తీరుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. భారత్ ,పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమెరికా ఒత్తిడి మేరకే చేశారు అని పలువురు విశ్లేషకులు, రాజకీయ నేతలు సైనిక నిపుణులు కూడా అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అమెరికా యుద్ధం చేస్తే, నష్టం లేదు కానీ భారత్ పాక్ దేశాలు మధ్య యుద్ధం జరుగుతే తీవ్ర స్థాయిలో నష్టం జరుగుతుందని, పెద్దన్న పాత్రకు అది తగునా అనే విమర్శలు లేకపోలేవు. భారత్ పాక్ మధ్య ఉన్న సమస్యను పరిష్కరించేందుకు ఆయన ఎవరు..? భారత్ అంతర్గత విషయాలను తలదూర్చడం పెద్దన్న పాత్రకు తగదు. ఇప్పటికే అయన నెట్టింట్లో విమర్శలు వ్యక్తం అవుతున్న పట్టించుకోలేని విధంగా వ్యవహరించడం అనేది ట్రంప్ కు చెల్లింది. ట్రంప్ చేసిన ప్రకటన చూస్తే, ఇది భారత విదేశాక విధానానికి వ్యతిరేకమైన ప్రకటన, భారత్ ఎప్పుడూ కాశ్మీర్ సమస్యను దైవపక్షకంగా మాత్రం పరిష్కరించాలన్న నిబంధనను ప్రకటిస్తూ వచ్చింది. డోనాల్డ్ ట్రంప్ వాక్యాలు అత్యంత ప్రమాదకరమని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు ప్రమాదకరమని ఆయన అభివర్ణించారు. దక్షిణాసియా టెర్రరిజం పోర్టల్ ప్రకారం 2014 -2020 మధ్య మాకు దాదాపు 5000 సార్లు కాల్పుల విరమణ ఉల్లంఘించింది. భారత్ పై ఉగ్రవాదులను పెంపొందిస్తూ, భారత్ పైకి పంపడం పాకిస్తాన్ కు వెన్నతో పెట్టిన విద్య. ఉగ్రవాదని, ఆల్ ఖైదా ను పోషిస్తున్న పాకిస్తాన్ కు ఆర్థికంగా సహకరిస్తూ, దేశాలు చేస్తున్న సహకారాన్ని కూడా గమనించాల్సిందే, అంటే ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ పాక్, భారత్ ఆర్థికంగా బలపడుతున్న దేశంపై దీనిపై ఈ రకమైన దాడి చేయాల్సిందేనని, చైనా, అమెరికా పట్ల కొన్ని అనుమానాలు కూడా లేకపోలేదు. ఎందుకంటే భయంకరమైన యుద్ధం జరుగుతుందని దానివల్ల అణ్వాయుధాలు కలిగిన దేశాలు కావున తీవ్రస్థాయిలో నష్టం జరుగుతుందని దాదాపు లక్ష మంది వరకు చనిపోయే ప్రమాదం కూడా లేకపోలేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనడంలో అంతర్యం ఏంటంటే నేను చెప్పకనే చెప్పుతూ బెదిరింపులకు గురి చేస్తున్నాను అనే విధానం. ఇప్పటికైనా అమెరికాకు ఎంత దూరంగా ఉంటే అంత భారత్ కు మేలు జరుగుతుందనేది స్పష్టంగా కనిపిస్తుంది. అమెరికా వల్ల లాభం తక్కువ నష్టం ఎక్కువ.! వారికి వాణిజ్య ఒప్పందల పై ఉన్న ప్రేమ భారతదేశంలో పౌరులు చనిపోతున్నారని బాధ మాత్రం కలిగిందని నేను అనుకోను. భారత్ పాక్ రాని ఆలోచన అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంపు రావడం ఏంటి..? భారత్ లో ఉన్న వనరుల దోచుకోవడమే..! సామ్రాజ్యం వాద దేశాలు ఈ రకమైన ఆలోచన చేస్తాయి ఇప్పటికైనా ప్రజాస్వామ్య దేశాలు గుర్తు ఎరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై మనదేశంలో చాలామంది విమర్శలు కూడా చేస్తున్నారు. ఆపరేషన్ సింధుతో ఏం సాధించామనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడిలో 28 మంది పౌరులు చనిపోతే ఎంతమంది ఉగ్రవాదులను మట్టుపెట్టాం వాటి లెక్కలు ఏంటి అని ప్రశ్నిస్తున్న సందర్భాలు లేకపోలేదు. వీటన్నిటికీ ప్రధానమంత్రి సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఉంది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని విదేశీ శాఖ మంత్రి ఎప్పటికప్పుడు ప్రపంచానికి తెలియపరిచాడు కానీ ఇక్కడ జరుగుతుంది ఏంటి..? వాస్తవానికి ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో మట్టు పెడితే కాల్పుల విరమణ చేసుకోవాల్సిందే. కానీ అది జరగలేదు. శాంతి చర్చలు దేశానికి మంచిదే కానీ అది ఎప్పుడు చెడుపై మంచి గెలిచినప్పుడు కానీ చెడు మిగిలి ఉండగా శాంతి చర్చలు ఎంతవరకు సమంజసం. ఇరుదేశాల మధ్య జరుగుతున్న చర్చలు ఇతర విదేశీల ఒత్తిడి ఉండకుండా జరిగినప్పుడే రెండు దేశాలు శాంతియుతంగా ఉంటాయని మనం అనుకోవాలి. కానీ ఒకరు చేతిలో కీలుబొమ్మగా ఉండి కాల్పుల విరమణ జరుపుకోవడం, పెద్దన్న పాత్ర పోషిస్తున్న అమెరికన్ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు, కాల్పుల విరమణ జరిగిందని దేశంలో ఇప్పటికే విశ్లేషకులు రాజకీయ విశ్లేషకులు తప్పుపడుతున్నారు. ఇప్పటికైనా అమెరికన్ వాణిజ్య పొందాలను తిరస్కరించాల్సిందేనని, దేశంలో ఎన్నికల కోసమే ఈ యుద్ధాన్ని మొదలుపెట్టారా..? అనే విమర్శలు రాకుండా ఉండాలంటే, పాక్ ఉగ్రవాద శిబిరాలను పరిపూర్ణంగా మట్టు పెట్టాల్సిందే. మరి అలా జరుగుతుందా లేదా అనేది వేచి చూడాల్సిందే.






## టీపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేసినఅనుచిత వాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని ముదిరాజ్ గుర్రాల మల్లేశం డిమాండ్




**తెలంగాణ సేన న్యూస్ :** హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజెందర్ ముదిరాజ్ పై టి.పి.సి.సి. అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ మరియు టి.పి.సి.సి. వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేసిన అనుచిత వాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం ముదిరాజ్ మరియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ మరియు రాష్ట్ర యువత అధ్యక్షులు పండుగ బాలు ముదిరాజ్ అధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ నాయకులు మాట్లాడుతూ గత రెండు రోజులుగా టి.పి.సి.సి. అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ మరియు టి.పి.సి.సి. వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ జగ్గారెడ్డి. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ ముదిరాజ్ గారిపై కులం పేరుతో దూషిస్తూ చేసిన అనుచిత వాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని మరియు క్షమాపన చెప్పాలని డిమాండ్ చేసారు.ఇలాంటి విమర్శలు చేసిన నాయకులు ఒక జాతీయ పార్టీలో ఉండి ఇంతటి దిగజారుడు మాటలు మాట్లాడడం తగిన చర్య కాదని అన్నారు. రాజకీయ నాయకుల విమర్శలు విధానపరంగా ఉండాలి కాని ఇలా వ్యక్తులను కించపరిచేలా వ్యక్తిగతంగా ఉండకూడదని, ఇప్పటి కైనా ఇలాంటి దివాలాకోరు రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. వారు రాజెందర్ గారిపై మాట్లాడిన దానిపై భేషరతుగా క్షమాపన చేప్పాలని, అలా చేయని పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్లు అందరూ నిరసనలు తెలియజేస్తారని హెచ్చరించారు.అంతే కాకుండా కాంగ్రేస్ నాయకులు పాలనపై దృష్టి సారించకుండా అనుచిత వాఖ్యలు చేస్తున్నారని, కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ముదిరాజులకు ఇచ్చిన హామీలు అమలు చేసే విషయంలో ఎలాంటి పురోగతి చూపించడం లేదని అన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ మొదటి అంశం అయిన బిసి రిజర్వేషన్ అంశానికి చర్యలు చేపట్టి కులగణ సంపూర్ణ పూర్తిచేసి బిసిల రిజర్వేషన్లలో ముదిరాజుల జనాభాకు తగట్లు వాటా ఇవ్వాలని ప్రభుతా డిమాండ్ చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లను బిసిలకు కల్పించాలని కోరారు. అభయహస్తం లో పేర్కొన్న హామీ ప్రకారము జి.వో. 15 తేది 19-02-2009 ముదిజాజ్/ముత్తరాసి/తెనుగోళ్లు బి.సి. “డి” నుండి బి.సి. “ఏ” పునరుద్ధరణ చేసి తక్షణమే దానిని బి.సి. “ఏ”లో చేర్చడం జరగాలి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం %ూాజ%11/10/2022 ఈ సమస్యను రాష్ట్ర కమీషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందున తెలంగాణ బిసి కమిషన్ తగిన ఆదేశాలు జారీ చేసి పై హామీ అమలు చేయవలసిందిగా కోరారు. ముదిరాజుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటీవ్ సోసైటీస్ కార్పోరేషన్ లిమిటెడ్ ను ఏర్పాటు చేసి దానికి 50కోట్లు మాత్రమే కేటాయించారని, మా సంఖ్య పరంగా కూడా అలోచించి రూ? 1000 కోట్ల నిధులు కేటాయించవలసిందిగా డిమాండ్ చేస్తున్నామని తెలపారు. అంతే కాకుండా గత ప్రభుత్వంలో మత్స్యకారులకు కేటాయించిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం లో భాగంగా దానిని 20 కోట్లకు మాత్రమే కుదించి మత్స్యకారులకు తీరని అన్యాయం చేస్తున్నారని తెలుపుతూ కాంగ్రేస్ ప్రభుత్వం ముదిరాజులకు/మత్స్యకారులకు ఇచ్చిన ఎన్నికల మహీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గం మరియు జిల్లా అధ్యక్ష/కార్యదర్శులు మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు హాజరైనారు.

శ్రీ గుర్రాల - మల్లేషం -ముదిరాజ్ రాష్ట్ర) వర్కింగ్ ప్రెసిడెంట్
శ్రీ, పల్లెబోయిన అశోక్- రాష్ట్ర) ప్రదాన కార్యదన్న,శ్రీ పండుగ బాలు
యువత అధ్యక్షులు శ్రీ) శానబోయిన రాజ్ కుమార్ , శ్రీ పోలు లక్ష్మణ్ ముదిరాజ్ మత్స్యశాఖ మాజీ అధ్యక్షుడు,
శీ) చొప్పరి సోమయ్య మత్స్య శాఖ అధ్యక్షులు (%ఎష్ట్రఅ2)
%శ్రీ గూడేపల్లి తిరుపతి -రాష్ట్ర కార్యదర్శి,,
శీ) పొన్నం మొగిలి- జిల్లా అధ్యక్షులు (వరంగల్ )
పులి రజనీ కాంట్ హన్మకోండ జిల్లా అక్యక్షులు
జోరుక సదయ్య -జిల్లా అధ్యక్షులు (భూపాలపల్లి)
శ్రీ దండు ప్రశాంత- వరంగల్
శీ) పల్లెబోయిన సురేష్ -వరంగల్.

# ఆకలి బాధలు చూడమంటే అక్కడ అరెస్టులా

### పగడాల శివ, పి.వై.ఎల్.

**పోచంపల్లి, తెలంగాణ సేన న్యూస్ :** పోచంపల్లి చేనేత కార్మికుల ఆకలి బాధలు, కష్టాలు చూడమంటే అక్రమంగా అరెస్టులు చేస్తారా? నిర్బంధించి పోలీస్ స్టేషన్లో ఉంచుతారా? ఇదేనా ప్రజాస్వామ్య తెలంగాణ? అని పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు.హైదరాబాద్లో జరుగుతున్న ప్రపంచ అందాల పోటీల పోటీదారులు పోచంపల్లికి వస్తున్న సందర్భంగా పోచంపల్లిలోని ప్రగతి శీల యువజన సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ పోచంపల్లి పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ పోచంపల్లిలో ఏళ్ళుగా కష్టపడుతున్న చేనేత కార్మికుల కష్టాలు పోవడం లేదని, ఆకలి బాధలు ఆత్మహత్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, వారి కష్టాలను బాధలను చూడాలని, ప్రభుత్వం ఈ కార్మికులను పట్టించుకోవాలని అడిగినందుకు ముందుగానే అక్రమంగా ఇల్లమీదికి వచ్చి అరెస్టులు చేశారని, గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా నిరసనకారులని, ప్రశ్నించే వాళ్ళని పోలీసుల చేత నిర్బంధిస్తున్నారని, ఆరు గారెంటీలతోపాటు ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్య తెలంగాణ అని చెప్పిన రేవంత్ రెడ్డి గారు, ఇలా ఏ నేరం చేయని నిరసనకారులని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య తెలంగాణ అవుతుందా అని అన్నారు. అధికారంలో రాకముందుకు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలని అమలు చేయకుండా ఏ పథకం అమలు చేయమన్నా కూడా ప్రభుత్వం దగ్గర నిధులు లేవు, ఎలా అమలు చేయమంటారని మైక్ ల ముందుకొచ్చి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి గారు, మరి ఏ నిధులతో ఈ అందాల పోటీ నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క అందాల పోటీదారురాలికి భోజనానికే ఒక పూటకి లక్ష రూపాయలు ఖర్చు పెడుతున్న మీరు, ఈ రాష్ట్రంలో సామాన్య ప్రజల కోసం వారికి ఇచ్చిన మాట ప్రకారం పథకాలు అమలు చేయమంటే మాత్రం నిధులు లేవని మాట్లాడుతున్నారు. ఇప్పటికైనా మీ ప్రభుత్వం ప్రజల గురించి ఆలోచించినట్లయితే ప్రజా సమస్యల గురించి ఆలోచించినట్లయితే వెంటనే ఈ అందాల పోటీలను రద్దుచేసి, ఏదైతే మీరు ఆరు గ్యారెంటీలుగా ఇచ్చారో ఆ హామీలను వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో నిరసనలు, ఉద్యమాలు పెద్ద ఎత్తున చేస్తామని గత ప్రభుత్వానికి పట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో గోరుగంటి ముత్యాలు, పోతగల నరసింహా, సిపిఎం నాయకులు మంచాల మధు, దుబ్బాక జగన్ తదితరులు వున్నారు.





## హక్కులకు భంగం కల్గించిన కండక్టర్ పై చర్యలు తీసుకోవాలి

### వి.హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ధరణికోట నరసింహా,

### సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్.



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 15 :** వికలాంగుల హక్కుల కు భంగం కలిగించిన టి ఎస్ ఆర్ టి సి, బస్ కండక్టర్ పై చర్య తీసుకోవాలని, వికలాంగుల హక్కుల పోరాట సమితి, జిల్లా అధ్యక్షులు ధరణికోట నరసింహ ,సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ లు డిమాండ్ చేశారు.గురువారం భువనగిరి లో మీడియాతో మాట్లాడుతూ, వికలాంగుల హక్కుల చట్టం 2016 అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.జి. రేణుక అనే వికలాంగురాలు, తన చంటి పిల్లాడితో భువనగిరి నుంచి ఉప్పల్ వెళ్ళడానికి ,జనగాం డిపో కు చెందిన ఆర్టీసీ బస్ నెంబర్ టీ ఎస్ సి 7 6864 ఎక్స్ ప్రెస్ బస్ ను ,మే 15 వ తేదీన ఉదయం 7. 15 నిమిషాలకు భువనగిరి లో ఎక్కి ఉప్పల్ కు ప్రయాణిస్తున్న క్రమంలో , బస్ లో వికలాంగులకు కేటాయించిన సీటు లో కూర్చోవడానికి ప్రయత్నం చేసింది. కానీ అప్పటికే ఆ సీట్లో ఇతరులు కూర్చున్నారు. రేణుక బస్ కండక్టర్ తో చెప్పి వికలాంగులకు కేటాయించిన సీట్లలో కూర్చోవడానికి ప్రయత్నం చేసింది. కానీ కండక్టర్ ఎలాంటి స్పందన లేకుండా, వికలాంగురాలైన రేణుక కు సహకరించకుండా, ఆమె ను అసభ్య పదజాలంతో దూషించి , సీటు ఉన్న బస్ లో రావాలని, వికలాంగులకు కేటాయించిన సీట్లలో ఎవరైనా కూర్చోవచ్చు అని, బస్ లో రాసినంత మాత్రాన అది అమలు జరిగదని, వెటకారంగా మాట్లాడు తూ, రేణుక ఆత్మాభిమానం దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.టి ఎస్ ఆర్ టి సి జనగాం డిపో కు చెందిన గా తెలిపారు. ఆర్టీసీ డిపో మేనేజర్, వరంగల్ రీజినల్ మేనేజర్ లు వెంటనే స్పందించి, కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని లేనిచో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.





తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 16 - 05 - 2025

# సింధూ వైభవానికి వందేండ్లు








భారతావనికి ఎందరో వచ్చారు..శతాబ్దాలపాటు ఇక్కడ హుకుం చేశారు!దోచుకున్నంత దోచుకున్నారు!మనకు బతకడం చేతకాదని గేలి చేశారు. ఇక్కడి వాళ్లకు కట్టూబొట్టూ, నాగరికత నేర్పిందే తామని చరిత్ర రాసుకున్నారు.కానీ, మన వైభవం ఏనాటిదో చాటి చెప్పింది సింధూ నాగరికత. వేల సంవత్సరాల కిందట వందల ఏండ్లు కొనసాగిన సింధూ వైభవం.. ప్రపంచానికే పాఠం. నేటి మన మేటి జీవన విధానానికి మూలం. పరిపాలనలో సూత్రాలు, గృహనిర్మాణంలో చిత్రాలు, వ్యవసాయంలో విధానాలు.. అత్యున్నత జీవనశైలికి ఆలవాలమై, భారతదేశ అస్తిత్వాన్ని చాటి చెప్పిన సింధూ నాగరికత వైభవం వెలుగు చూసి వందేండ్లు అయింది.2024%ూ% ఇది ప్రాచీన భారతదేశ వైభవం సింధూ నాగరికత బయల్పడిన శతాబ్ది సంవత్సరం. అయితే, చాలామందికి మనదేశ చరిత్ర, సంస్కృతి మూలాల గురించి అంతగా తెలియవనే చెప్పుకోవాలి. అసలు భారతదేశ చరిత్ర సింధూ నాగరికతతో మొదలవుతుంది. ఇది దాదాపు ఐదువేల ఏండ్ల ప్రాచీనమైంది. అంటే అంతకుముందు మనుషులు లేరని కాదు.. అదంతా ఆదిమ దశ. వాడిన వస్తువుల ఆధారంగా జీవిత విధానం తెలుసుకోవాల్సిందే! అదే సింధూ నాగరికతలో ప్రజలకు తమదైన పట్టణ ప్రణాళిక, ఆరాధన, లిపి సంప్రదాయాలు ఉన్నాయి.ఈ నాగరికత ప్రధానంగా సింధూ, దాని ఐదు ఉపనదులు, థార్ ఎడారిలో ఇంకిపోయిన సరస్వతీ నదుల కేంద్రంగా భారత్, పాకిస్తాన్ దేశాల్లో విస్తరించింది. ప్రసిద్ధ నగరాలైన హరప్పా, మొహెంజోదారో దేశ విభజనతో పాకిస్తాన్‌కు వెళ్లిపోయాయి. గుజరాత్‌లోని లోథాల్, రాజస్థాన్‌లోని కాలిబంగన్, హర్యానాలోని రాఖీగఢీ భారత్‌లో ప్రసిద్ధ స్థలాలు. పురావస్తు వివరాల జోలి అలా ఉంచితే%ూ% భారతీయుల ఆరాధనకు సంబంధించిన కోనేరు, పశుపతి రూపంలో శివుడు, అమ్మవారి ఆరాధనకు మూలాలు సింధూ నాగరికతలోనే ఉండటం విశేషం.వందేళ్లకు ముందు%ూ% సరిగ్గా చెప్పాలంటే 1924 సెప్టెంబర్ 20 కంటే ముందు నైలు నది ప్రవహించే ఈజిప్ట్, యూఫ్రటిస్-టైగ్రిస్ నదుల పరీవాహక ప్రాంతమైన మెసపొటేమియా (ఇప్పటి ఇరాక్) వంటి దేశాల్లోని అతికొద్ది నదీ తీర మైదానాలలోనే అత్యంత పురాతనమైన నాగరికతలు మనుగడ సాగించాయని నమ్మేవారు. కానీ, ఆ రోజున అప్పటి భారత పురావస్తు శాఖ అధికారి సర్ జాన్ మార్షల్ 'ఇలస్ట్రేటెడ్ లండన్ న్యూస్' పత్రికలో 'ఫస్ట్ లైట్ ఆన్ లాంగ్ ఫర్గాటెన్ సివిలైజేషన్' (దీర్ఘకాల విస్మృత నాగరికతపై తొలి వెలుగు) అనే వ్యాసం రాశాడు. దీంతో భారతదేశంలో కూడా ప్రపంచ నాగరికతలతో సమానంగా తులతూగిన నాగరికత ఒకటి వర్ధిల్లిందని మొట్టమొదటిసారిగా ప్రపంచానికి తెలిసింది.ఆ వ్యాసంలో మార్షల్ ఆనాటికి భారత్‌లో బయల్పడిన రెండు నగరాలు%ూ% హరప్పా, మొహెంజోదారో గురించే ప్రస్తావించాడు. ఆ తరువాత గడిచిన వందేండ్లుగా జరుగుతున్న పురావస్తు తవ్వకాల్లో అలాంటివి సుమారు రెండువేల నగరాలు వెలుగు చూశాయి. ఆ నగరాలలో బయల్పడిన పురావస్తు విశేషాల విశ్లేషణ ఈ సింధూ మైదాన ప్రాంతంలో వర్ధిల్లిన నాగరికత ప్రపంచంలోని ఇతర నదీ తీర మైదాన ప్రాంతాలకు వ్యాపించిందని తెలియజేసింది.

### అలెగ్జాండర్ కాలం నుంచే

సుమారు 2350 ఏళ్ల కిందట గ్రీకువీరుడు అలెగ్జాండర్ ప్రపంచ దండయాత్రలో భాగంగా భారతదేశ వాయవ్య సరిహద్దుల వరకు వచ్చాడు. అప్పుడు ఆయన పరివారంలోని కొంతమంది హరప్పా-మొహెంజోదారో నగరాల శిథిలాలను చూశారు. అంత పెద్దదిబ్బల వెనుక చారిత్రక ఆంతర్యమేమిటో తెలియక విస్తుపోయారట. 1826లో కూడా ఐరోపా ఖండానికి చెందిన పరిశోధకుడు ఆ దిబ్బలను చూసి ఆశ్చర్యపోయాడట. ఆ దిబ్బలలో%ూ% ప్రత్యేకించి హరప్పా దిబ్బలలో 1850లలో రైల్వే లైన్ల నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు పెద్ద ఎత్తున ఇటుకలను తరలించారు.దాన్ని అప్పటి భారత పురావస్తు శాఖ అధికారి అలెగ్జాండర్ కన్నింగ్హామ్ చూస్తూ ఊరకుండిపోయాడట. చివరికి 1920లో పురావస్తు శాఖ అధికారి రఖల్ దాస్ బెనర్జీ మొహెంజోదారో దిబ్బలపైనున్న 2వ శతాబ్దం నాటి కుషాను రాజుల కాలపు బౌద్ధస్తూపం, దానికి అనుబంధంగా ఉన్న బౌద్ధ ఆరామ, విహారాలను బయల్పరిచే తవ్వకాలు చేపట్టాడు. ఆ సమయంలోనే వాటి కింద అత్యంత ప్రాచీన మహానగరపు ఆనవాళ్లు ఉండటాన్ని గుర్తించాడు.అనంతరం దశాబ్ద కాలంలో (1921-31) జరిపిన తవ్వకాలలో పాకిస్తాన్‌లోని సింధ్ రాష్ట్రంలో ఉన్న మొహెంజోదారోలో అంతకుమునుపు రెండు మూడు సహస్రాబ్దుల ముందే అత్యంత ప్రాచీన పట్టణ నాగరికత వర్ధిల్లిందని తెలిసింది. అదేకాలంలో దయారామ్ సాహ్ని అనే మరో పురావస్తు శాఖ అధికారి పాకిస్తాన్ పంజాబ్ ప్రాంతంలోని హరప్పా దగ్గర చేపట్టిన తవ్వకాలలో కూడా సమకాలికంగా మరో మహానగరం వర్ధిల్లిందని తెలిసింది. సుమారు 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ రెండు నగరాలూ సింధూ నది లోయలో ఉండటం వల్ల ఈ నగర నాగరికతకు 'సింధూ లోయ నాగరికత' అనే పేరు వచ్చింది.

### నాగరికత విస్తృతి

ఆ తరువాత ఈ వందేండ్ల కాలంలో ఈ నాగరికతకు చెందిన వందలాది నగరాలు వెలుగు చూశాయి. 1947లో భారతదేశం నుంచి పాకిస్తాన్ విడిపోవడం వల్ల రెండు దేశాల్లోనూ ఇప్పటివరకు సుమారు 1500 ప్రదేశాల్లో తవ్వకాలు జరిపారు. భారతదేశంలో సింధూలోయ నగరాలు సరస్వతి, తపతి, నర్మద, గోదావరి నదుల లోయల్లో కూడా విస్తరించాయని తెలిసింది. ఇంకా దక్షిణంగా కేరళలోని నీల నది, తమిళనాడులోని వైగై నది ప్రాంతాల వరకూ ఈ నాగరికత విస్తరించిందని కూడా వాదనలు ఉన్నాయి. ఉత్తర దిశలో టిబెట్‌లోని కైలాస పర్వతం వరకూ ఈ నాగరికత వ్యాప్తి చెందిందనీ పేర్కొంటారు. ఒక రకంగా చెప్పాలంటే సింధూ లోయ నాగరికత అని తొలుత పేర్కొన్న నాగరికత క్రమంగా భారతదేశం అంతటా విస్తరించిందని తెలియవస్తున్నది.

### భారత్ నుంచే వలసలు

హరప్పా, మొహెంజోదారో నగర శిథిలాల్లో లభించిన చిత్రిత పాత్రలు (పెయింటెడ్ సెరామిక్ వేర్), లిఖిత ముద్రికలు మధ్యధరా సముద్ర తీర ప్రాంతాల్లో కూడా కొన్ని పోలికలతో లభించాయి. దీంతో సింధూ నాగరికతపై ఆ ప్రాంతాల ప్రభావం ఉందని తొలుత భావించారు. మొహెంజోదారో తవ్వకాలు చేపట్టిన రఖల్ దాస్ బెనర్జీ 'ఈ సంస్కృతికి తూర్పు మధ్యధరా ప్రాంతంలోని ఐజియా సంస్కృతితో ప్రత్యక్ష పరిచయం ఉంది' అన్నాడు. 'ఇక్కడి పెయింటెడ్ సెరామిక్ వేర్, లిఖిత ముద్రికల పోలికలు క్రీట్ దేశంలోని మినోవా పురావస్తువుల్లో కనిపిస్తాయి' అని కూడా ఆయన పేర్కొన్నాడు.ఆయనే ఇంకా 'ఇక్కడి లిఖిత ముద్రికలకు, మధ్యధరా ప్రాంతంలోని మైసేనియా యుగపు చిత్రలిపికి ఒక సామ్యత కనిపిస్తుంది' అనీ అన్నాడు. ఆయన వ్యాఖ్యల ఆధారంగా సర్ జాన్ మార్షల్ సింధూ నాగరికత పశ్చిమ దేశాల నుంచి చొచ్చుకు వచ్చిన నాగరికత అని, ఆ తరువాత యుగాల్లోనూ చోటు చేసుకున్న మానవ వలసలే భారత 'దేశీయ' సంస్కృతి వృద్ధి చెందడానికి కారణం అని అభిప్రాయం వ్యక్తంచేశాడు. అయితే, అలా అని చెప్పడానికి స్పష్టమైన కారణాలూ కనిపించవనీ ఆయనే అన్నాడు. బలూచిస్తాన్‌లో లభ్యమైన చిత్రిత పాత్రలు, ఇతర వస్తువుల్లో సింధూ లోయలోని వస్తువులతో సామ్యత ఉంది. దీంతో భాషా పరమైన కారణాల నేపథ్యంలో మధ్యధరా ప్రాంతాలతో సంబంధాలు కలిగిన ద్రావిడ జాతులు అప్పటి భారత్‌లో ప్రవేశించాయనీ సర్ జాన్ మార్షల్ అన్నాడు.ఆ తరువాత కాలంలో పలువురు పరిశోధకులు ఓ పక్క సింధూ నాగరికతకు ద్రావిడ భాషా ప్రజల మూలాలు ఉన్నాయని చెప్తూనే, బయటి దేశాల నుంచి వచ్చిన ఆర్యులు ఇక్కడి సింధూ నాగరికతను నాశనం చేసి తమ వైదిక నాగరికతను భారతదేశంలో విస్తరింపజేశారంటూ సిద్ధాంతీకరించారు. అలా భారతదేశానికి అనాది కాలం నుంచే దేశీయ స్వతంత్ర రాజకీయ, సామాజిక-సాంస్కృతిక వ్యవస్థలు లేవనే అర్థం స్ఫురించేలా వ్యాఖ్యానించారు. కానీ ఇటీవల ఢిల్లీకి వాయవ్యంగా 150 కి.మీ. దూరంలో హర్యానాలో ఉన్న రాఖీగఢ్‌లో లభించిన సింధూ నాగరికత పూర్వయుగానికి చెందిన మానవ కళేబరాల డీఎన్ఏ పరీక్షలు సింధూ ప్రజలు విదేశాల నుంచి వచ్చినవారు కాదని, ఈ దేశీయులేనని, వీరికి- అండమాన్ దీవుల్లో నివసిస్తున్న ప్రజలకూ జన్యు సంబంధాలు ఉన్నాయని నిర్ధారించాయి.

### బౌధాయన శ్రౌత సూత్రంలోనూ

ఇక క్రీ.పూ. 6వ శతాబ్దానికి చెందినదిగా భావిస్తున్న 'బౌధాయన శ్రౌత సూత్ర' (18.44) లోని 'ప్రత్యయన్ అమావసుః ప్రవవ్రాజ' అనే సూత్రం 'పురూరవుడు- ఊర్వశి సంతానమైన అమావసువు వంశీకులైన గాంధార, పరశు, ఆరట్టలు పశ్చిమ ప్రాంతాలకు వలసపోయి తమ పేర్లతో గాంధార, పర్షియా, ఆరరత్ మొదలైన దేశాలను పాలించారు' అని విశదం చేసింది. టర్కీలోని బోగజ్‌కోయిలో లభించిన క్రీ. పూ. 1380 నాటి వ్యాపార సంబంధ శాసనాలు ప్రస్తావించిన ఇందర, మిత్రస్, ఉరువనస్, నాసతియ అనే దేవతలు భారత వైదిక దేవతల పేర్లే కావడం గమనార్హం.ఆ తరువాత రెండు శతాబ్దాలలో%ూ% అంటే క్రీ.పూ.12వ శతాబ్దం నాటికి భారత్ నుంచి వలస వెళ్లిన ప్రజలు గ్రీసు దేశంలోని మినోవా- మైసేనియా సంస్కృతిని నిర్మూలించి అక్కడ తమ సంస్కృతిని ప్రవేశపెట్టారు. ఆరరత్‌లోనైతే క్రీ.పూ. 3వ సహస్రాబ్దం అంతమయ్యే నాటికే అక్కడ భారత సంస్కృతి పరిఢవిల్లింది.బౌధాయన శ్రౌత సూత్రం లోని 'ప్రాణాయః ప్రవవాజ తస్యతే కురు పాంచాలః కాశీ విదేహా ఇత్యేతద్ ఆయనం ప్రప్రాజం' అనే సూత్రం 'పురూరవ- ఊర్వశి సంతానమైన ఆయు తూర్పు వైపునకు వలసపోగా అతని సంతతివారే కురు పాంచాలులు, కాశీ విదేహులు అయ్యారు' అని ప్రస్తావించింది. క్రీ.పూ.2వ సహస్రాబ్దంలో రాజస్థాన్‌లోని బనస్ లోయలో వర్ధిల్లిన కాంస్య యుగ సంస్కృతి అక్కడి (పశ్చిమం) నుంచి తూర్పు వైపున గంగా మైదానంలో ఉన్న కురు పాంచాల, కాశీ (ఉత్తరప్రదేశ్), విదేహ (వాయువ్య బీహార్) వైపు ప్రయాణించడం పురావస్తు తవ్వకాల ద్వారా కూడా రుజువైందని భారత పురావస్తు శాఖ సంచాలకులుగా పనిచేసిన బి.బి.లాల్ చెప్పారు.

### భారతీయ సంస్కృతి మూలాలు

భారత్ పాకిస్తాన్ దేశాల్లో విస్తరించిన సింధూ-సరస్వతీ నదీ తీరాల్లో వెలసిన నగరాల తవ్వకాల ద్వారా భారత దేశ సంస్కృతికి మూల రూపాలైన ఎన్నో విషయాలు వెలుగు చూశాయి. వాటిలో మత విశ్వాసాలు, లిపికి సంబంధించిన విషయాలు బాగా ఆసక్తిని రేకెత్తించాయి. మొహెంజోదారోలో వందేండ్ల కిందట విశాలమైన మందిరం, యజ్ఞవేదిక, ఉంగరం ఆకారపు శిల్పాలు (రింగ్ స్టోన్స్), సమాధులు వెలుగు చూశాయి. ఆ తవ్వకాలు చేపట్టిన రఖల్ దాస్ బెనర్జీ ఆ విశాలమైన మందిరం మధ్యలో విగ్రహం ఉండేదేమో అన్నాడు. కానీ, తదనంతర కాలంలో మందిరంగా భావించిన ఆ నిర్మాణం విశిష్ట లక్షణాలతో విలసిల్లిన కోనేరు (గ్రేట్ బాత్) అని తేలింది. రకరకాల పరిమాణాలు, రంగుల్లో లభించిన రింగ్ స్టోన్స్ ఉపరితలం, అడుగు భాగాలు వంకరటింకరగా ఉన్నాయట. వాటిని రఖల్ దాస్ భర్తరీలు అని పేర్కొన్నాడు. భర్తరీలు అంటే నిత్యం ప్రకాశించే హోమగుండాలు అని అర్థం. ఆ తరువాతి కాలపు తవ్వకాల్లో సింధూ నాగరికత ప్రజలు పూజించిన యోని, లింగం బొమ్మలు లభించాయి. వీటి సంయోజిత రూపమే తదనంతర కాలపు శివలింగంగా పరిణమించిందని చెప్పవచ్చు.

### ద్రావిడ భాష కావచ్చు

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం మొదలైనవి ద్రావిడ భాషలు. వీటికి మూలం సింధూ ప్రజల భాష కావచ్చని కొంతమంది పురావస్తు శాస్త్రజ్ఞులు, చరిత్రకారుల అభిప్రాయం. సింధూ-సరస్వతి మైదాన నగరాల్లో లభించిన అతి ముఖ్యమైన వస్తువులు వివిధ రకాలైన చిత్రాలు, అక్షరాలతో కూడిన ముద్రికలు. వేలాదిగా లభించిన ఈ ముద్రలను స్టియటైట్, రాయి, పేస్ట్, ఏనుగు దంతాలతో చేశారు. కొన్ని రాగి కడ్డీలు కూడా లభించాయి. ఈ ముద్రికలు చాలావరకు చతురస్ర ఆకారంలో ఉన్నాయి. వాటిపైన ఇప్పటికీ సరిగా అర్థం కాకుండా ఉన్న రాతలను సర్ జాన్ మార్షల్ 'చిత్రలిపి' (పిక్టోగ్రఫిక్ స్క్రిప్ట్) అన్నాడు. వాటిపైన ఎద్దులు, కొమ్ము ఉన్న మృగం మొదలైన జంతువుల బొమ్మలు అసాధారణంగా కనిపిస్తాయి. అనంతర కాలంలో ఆ ముద్రికలపై విశేష పరిశోధన చేసిన ఐరావతం మహదేవన్ సుమారు 4 వేల ముద్రికల పైన దాదాపు నాలుగు వందల అక్షరాలతో రాసిన శాసనాలను (లెజెండ్స్) ఒక బృహత్తర నిఘంటువులో పొందుపర్చాడు. ఆయన, అస్కో పర్పోల అనే మరో విశిష్ట పరిశోధకుడు ఆ ముద్రికల పైనున్న లిపి భాష ద్రావిడ భాషలకు సంబంధించిందని భావించారు.ఒక రెండు విశిష్టమైన ముద్రికల పైన చిత్రితమైన యోగాసన మూర్తిని మార్టిమర్ వీలర్ అనే పురావస్తు శాఖ అధికారి 'పశుపతి శివుడు' కావచ్చని అభిప్రాయపడగా, ఒకరిద్దరు ఇటీవలి కాలపు పరిశోధకులు మాత్రం ఆ బొమ్మపై 'సర్ప శైలి'లో లిఖించిన అక్షరాలను 'రిషభ నామన్ కత' అని చదివి, వృషభనాథుని కొడుకు భరతుడు పాలించిన భూభాగానికే భారతదేశం అనే పేరొచ్చిందని తెలిపారు. కాగా, రెండేళ్ల కిందట చేసిన బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సింధూ లిపిని చదవడం పూర్తయిందని అన్నారు. అయినప్పటికీ ఆ లిపి, భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి తదితర విషయాలు సాధికారికంగా, శాస్త్రీయంగా ప్రజలకు ఇంకా తెలియవలసి ఉంది.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గా ఏకగ్రీవం తీర్మానం దరఖాస్తు.





**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం లో సంస్థగత ఎన్నికల పరిశీలకులుగా కూచన రవళి రెడ్డి టిపిసిసి అధికార ప్రతినిధి రాష్ట్ర ప్రధాన మహిళా ప్రధాన కార్యదర్శి.. మహబుబాబాద్ జిల్లా ఇన్చార్జి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల పార్టీ గ్రామ కమిటీ నూతన అధ్యక్షులుగా నియామకం ఎన్నిక కోసం దరఖాస్తు చేసుకోగా.. ఎదుల్లపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీగా కంచర్ల జలంధర్ చారి మరియు ఓటాయి గ్రామ కమిటీ అధ్యక్షులు గా పెండ్యాల సారంగపాణి. కంచర్ల శ్రీనివాస్ చారి రాంపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గా ఏకగ్రీవ తీర్మానంతో దరఖాస్తు పత్రాన్ని అధిష్టానానికి అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కమిటీ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి చల్ల నారాయణరెడ్డి రాష్ట్ర కార్యదర్శి వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, భానోత్ విజయ రూప్సింగ్ మాజీ ఎంపీపీ కొత్తగూడ. పులుస%శీ% పుష్పలత శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి .బిట్ల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి.మడిపెల్లి రవీందర్ సీనియర్ మండల నాయకులు. బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి రాములు, ఎరుకల రాజకుమార్. పి కుమార్. దాడి కోటిలింగం.జండా రామారావు, మండల రామ్ చందర్ మండల శ్రీనివాస్. తురుస దామోదర్ దయ్యాల కట్టమల్లు ల్యాదల్ల సోమనర్సయ్య శ్రీనివాస్. ఈసం స్వామి మాజీ సర్పంచ్ ఇరుప సారంగపాణి, దారం భూపాల్, చెన్నూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కండక్టర్లకు శాపంగా మారిన ఉచిత బస్సు పథకం



**వరంగల్ తెలంగాణ సేన :** రోజుకి రూ.5-6 వేలు టార్గెట్ తీసుకురావాలంటూ కండక్టర్లను వేధిస్తున్న ఆర్టీసీ అధికారులు ఉచిత బస్సు పథకం వల్ల బస్సులలో 90% నుండి 95% వరకు మహిళలే ప్రయాణిస్తుండడంతో ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న నగదు కలెక్షన్ పెరగడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్న అధికారులు దీంతో నగదు కలెక్షన్ పెంచాలని కండక్టర్లకు టార్గెట్లు నిర్ణయిస్తున్న అధికారులు బస్సులు మొత్తం మహిళా ప్రయాణికులతో నిండిపోతుంటే, డబ్బులు ఎలా వస్తాయంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కండక్టర్లు ఉచిత బస్సు పథకం వల్ల ప్రయాణికుల సంఖ్య పెరగడంతో విధులు నిర్వహించడమే సాహసంగా ఉందంటే కొత్తగా ఇలా టార్గెట్లు పెడితే ఎలా అని అధికారులను ప్రశ్నిస్తున్న కండక్టర్లు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఒక్కరోజులో 24 లక్షల మంది ప్రయాణిస్తుంటే అందులో 17 లక్షలు మహిళలే ఉంటున్నారని, బస్సులు మహిళలతో నిండిపోవడంతో పురుషులంతా క్యాబ్, మెట్రో, ఆటోల్లో ప్రయాణిస్తున్నారని ఆరోపిస్తున్న కండక్టర్లు ఉచిత బస్సు పథకం పెట్టకముందు గ్రేటర్ హైదరాబాద్‌లో రోజుకి రూ.4 కోట్లు ఆదాయం వచ్చేదని, ఇప్పుడు కేవలం రూ.2 కోట్లు మాత్రమే వస్తుందని చెప్తున్న కండక్టర్లు ఉచిత బస్సు పథకం వల్ల రోజు టికెట్ల మీద వచ్చే ఆదాయం తగ్గడంతో కొంతమంది డిపో మేనేజర్లు తమకు టార్గెట్లు పెడుతున్నారని, అది అసాధ్యమని స్పష్టం చేస్తున్న కండక్టర్లు.

## ఇద్దరు జవాన్లను కిడ్నాప్ చేసిన ఉగ్రవాదులు ఒకరు మృతి



జమ్ము కశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లాలో ఇద్దరు ఆర్మీ జవాన్లు కిడ్నాప్‌కు గురయ్యారు. కాకర్‌నాగ్ ప్రాంతం టెరిటోరియల్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు జవాన్లను ఉగ్రవాదులు ఎత్తుకెళ్లారు. అయితే, ఓ జవాన్ ఉగ్రవాదుల చెర నుంచి తప్పించుకోగా.. మరో జవాను కోసం పోలీసులు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టగా శవమై కనిపించారు.మంగళవారం అనంత్‌నాగ్ అటవీ ప్రాంతంలో అధికారులు యాంటీ టెర్రర్ ఆపరేషన్ చేపట్టిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే టెరిటోరియల్ ఆర్మీ యొక్క 161 యూనిట్‌కు చెందిన ఇద్దరు జవాన్లను ఉగ్రవాదులు కిడ్నాప్ చేసినట్లు ఆర్మీ అధికారి ఒకరు బుధవారం ఉదయం తెలిపారు. వారిలో ఓ జవాను ఉగ్రవాదుల చెర నుంచి తప్పించుకున్నట్లు చెప్పారు. తప్పించుకున్న సైనికుడికి రెండు బుల్లెట్ గాయాలు కూడా అయినట్లు తెలిపారు. గాయపడిన జవాన్‌ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. అతని పరిస్థితి నిలకడగానే ఉందని సదరు అధికారి వెల్లడించారు.మరోవైపు కిడ్నాప్‌కు గురైన మరో జవాను కోసం ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టగా.. అతని డెడ్‌బాడీ దొరికటన్లు సదరు వర్గాలు తెలిపారు. మృతి చెందిన జవాను శరీరంపై బుల్లెట్ గాయాలు ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
శుక్రవారం 16 - 05 - 2025

# మిగిలిపోయిన అన్నంతో చీజీ రైస్ బాల్స్ ఇలా చేస్తే ప్లేట్ ఖాళీ చేస్తార



వంటగదిలో మిగిలిపోయిన అన్నాన్ని వృథా చేయకుండా, రుచికరమైన చీజీ రైస్ బాల్స్‌గా మార్చే సులభమైన రెసిపీని తెలుసుకుందాం. ఈ వంటకం సాధారణ పదార్థాలతో తయారవుతుంది, సమయాన్ని ఆదా చేస్తుంది పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన స్నాక్‌గా నిలుస్తుంది. ఏడు సులభమైన స్టెప్స్ తో ఈ రెసిపీ తయారు చేయడం ఎంతో సులభం. అంతేకాదు ఆహార వృథాను తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. ఈ రెసిపీని తయారు చేయడానికి మొదటగా వంటగదిలో మిగిలిపోయిన అన్నాన్ని సేకరించడం ముఖ్యం. ఇది సాదా అన్నం కావచ్చు లేదా కూరగాయలు కలిపిన అన్నం కావచ్చు. అన్నం కొంచెం పొడిగా ఉంటే, అది రైస్ బాల్స్ తయారీకి బాగా సరిపోతుంది. ఈ దశలో అన్నాన్ని ఒక పెద్ద గిన్నెలోకి తీసుకుని, దానిని చేతితో కొద్దిగా విరిచి మెత్తగా చేయాలి, తద్వారా ఇతర పదార్థాలతో కలపడం సులభమవుతుంది.

### రుచికరమైన పదార్థాలను జోడించడం

అన్నంలో రుచిని పెంచడానికి, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, క్యారెట్, బీన్స్ లేదా ఇతర కూరగాయలను జోడించాలి. ఈ కూరగాయలు మిశ్రమానికి క్రంచీ టెక్స్చర్‌ను అందిస్తాయి. అలాగే, కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి, మరియు గరం మసాలా వంటి సుగంధ ద్రవ్యాలు చల్లితే రుచి మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఈ దశలో అన్ని పదార్థాలను బాగా కలపడం ముఖ్యం, తద్వారా రుచి సమానంగా వ్యాపిస్తుంది.

### చీజ్‌తో రుచిని పెంచడం

ఈ రెసిపీకి ప్రత్యేక ఆకర్షణ చీజ్. మొజారెల్లా లేదా చెడ్డార్ చీజ్‌ను తురిమి అన్నం మిశ్రమంలో కలపాలి. చీజ్ రైస్ బాల్స్‌కు క్రీమీ టెక్స్చర్ మరియు రిచ్ రుచిని జోడిస్తుంది. చీజ్‌ను మిశ్రమంలో సమానంగా కలిపితే, బాల్స్ వేయించినప్పుడు లోపల మెత్తగా, బయట క్రిస్పీగా ఉంటాయి, ఇది స్నాక్‌ను మరింత ఆకర్షణీయంగా చేస్తుంది.

### మిశ్రమాన్ని బాల్స్ చుట్టడం

మిశ్రమం సిద్ధమైన తర్వాత, దానిని చిన్న చిన్న బాల్స్ గా చుట్టడం తదుపరి దశ. చేతులను కొద్దిగా నీటితో తడిచేసుకుంటే మిశ్రమం అంటుకోకుండా సులభంగా బాల్స్ గా చుట్టవచ్చు. బాల్స్ గా చిన్నగా ఉండేలా చూసుకోవాలి, తద్వారా అవి సమానంగా వేగుతాయి మరియు సర్వ్ చేయడానికి అనుకూలంగా ఉంటాయి. ఈ దశలో మిశ్రమాన్ని గట్టిగా నొక్కి ఆకారం ఇవ్వడం ముఖ్యం.

### బ్రెడ్‌క్రంబ్స్‌తో కోటింగ్ చేయడం

రైస్ బాల్స్‌ను క్రిస్పీగా మార్చడానికి, వాటిని బ్రెడ్‌క్రంబ్స్‌తో కోట్ చేయాలి. ముందుగా, బాల్స్ గా కొట్టిన గుడ్డు లేదా కార్న్‌ఫ్లోర్ మిశ్రమంలో ముంచి, ఆ తర్వాత బ్రెడ్‌క్రంబ్స్‌లో రోల్ చేయాలి. ఈ కోటింగ్ బంతులుగా గోల్డెన్ క్రస్ట్‌ను అందిస్తుంది మరియు వేయించినప్పుడు అదనపు క్రంచీనెస్‌ను జోడిస్తుంది.

### రైస్ బాల్స్‌ను వేయించడం

తయారుచేసిన రైస్ బాల్స్‌ను మీడియం వేడి నూనెలో లోతుగా వేయించాలి. నూనె చాలా వేడిగా ఉంటే బయట కాలిపోయే అవకాశం ఉంది, కాబట్టి వేడిని నియంత్రించడం ముఖ్యం. వీటిని జాగ్రత్తగా నూనెలో వేసి, అన్ని వైపులా గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేవరకు వేయించాలి. వేగిన తర్వాత, వాటిని కాగితపు టవల్‌పై ఉంచి అదనపు నూనెను తొలగించాలి.

### సాస్‌తో సర్వ్ చేయడం

చీజీ రైస్ బాల్స్‌ను రుచికరమైన సాస్‌తో సర్వ్ చేయడం ఈ వంటకానికి అదనపు ఆకర్షణను జోడిస్తుంది. టమోటా కెచప్, మయోన్నైస్, లేదా స్పైసీ చట్నీ వంటి సాస్‌లు ఈ స్నాక్‌కు బాగా సరిపోతాయి. వేడిగా ఉన్న రైస్ బాల్స్‌ను సాస్‌తో ప్లేట్‌లో అందంగా అలంకరించి సాయంత్రం టీ సమయంలో లేదా పార్టీలలో సర్వ్ చేయవచ్చు, ఇది అందరినీ ఆకట్టుకుంటుంది.

# అవిసె గింజలు రోజూ తింటే ఆ వ్యాధి నయమవుతుందా వైద్యులు ఏమంటున్నారు



అవిసె గింజలు, ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన సూపర్‌ఫుడ్‌గా పిలుస్తారు. ఇవి మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైబర్, లిగ్నాన్స్ వంటి పోషకాలతో నిండిన ఈ గింజలు గుండె ఆరోగ్యం నుండి మధుమేహ నియంత్రణ వరకు అనేక విధాలుగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారికి ఈ గింజలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అవిసె గింజల ఆరోగ్య ప్రయోజనాలను వాటిని ఆహారంలో ఎలా చేర్చుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. అవిసె గింజలు మధుమేహం ఉన్నవారికి గొప్ప ఆహార ఎంపికగా పనిచేస్తాయి. ఈ గింజల్లోని అధిక ఫైబర్ కంటెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ ఆహారంలోని చక్కెర శోషణను నెమ్మదిస్తుంది, దీనివల్ల రక్త గ్లూకోస్ స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. కొన్ని పరిశోధనల ప్రకారం, రోజూ 10 గ్రాముల అవిసె గింజల పొడిని తీసుకోవడం వల్ల టైప్-2 మధుమేహం ఉన్నవారిలో ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. ఈ గింజలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి, ఇది మధుమేహ నిర్వహణలో కీలకం.

### గుండె ఆరోగ్యానికి మేలు

అవిసె గింజల్లో ఆల్ఫా-లినోలెనిక్ ఆమ్లం, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లం రూపంలో పుష్కలంగా ఉంటుంది, ఇది గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఈ గింజలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. రోజూ అవిసె గింజలను తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా ప్రీ-డయాబెటిక్ రోగులలో సిస్టోలిక్ రక్తపోటు గణనీయంగా తగ్గుతుంది. ఈ గింజల్లోని లిగ్నాన్స్ మరియు ఫైబర్ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి, ఇవి గుండె సంబంధిత సమస్యల నివారణకు సహజమైన మార్గంగా పనిచేస్తాయి.

### జీర్ణక్రియ బరువు నియంత్రణ

అవిసె గింజల్లో ద్రావణీయ మరియు ద్రావణీయం కాని ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఈ ఫైబర్ ఆకలిని నియంత్రిస్తూ ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, ఇది బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారికి అవిసె గింజలు ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీర బరువు మరియు బాడీ మాస్ ఇండెక్స్ తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ గింజలు జీవక్రియను మెరుగుపరచడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తాయి.

### క్యాన్సర్ నివారణలో సహాయం

అవిసె గింజల్లో లిగ్నాన్స్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో ఈ గింజలు సహాయపడతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. లిగ్నాన్స్ కణాల మరణాన్ని ప్రేరేపిస్తాయి మరియు గడ్డలకు రక్త సరఫరాను తగ్గిస్తాయి, ఇది క్యాన్సర్ వ్యాప్తిని నిరోధిస్తుంది. అవిసె గింజలను రోజూ తీసుకోవడం వల్ల క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే కీమోథెరపీ మందుల సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.

### చర్మం జుట్టు ఆరోగ్యం

అవిసె గింజల్లోని ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు మరియు యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ గింజలు చర్మంలో తేమను నిలుపుకోవడం, చర్మం యొక్క ఒరిగిపోవడం మరియు సున్నితత్వాన్ని తగ్గించడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి. అవిసె గింజలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల గాయాలు త్వరగా నయం అవుతాయి మరియు చర్మం సహజమైన గ్లోను పొందుతుంది. అదే విధంగా, ఈ గింజల్లోని పోషకాలు జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి, జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి మరియు జుట్టును బలంగా మారుస్తాయి.

### ఎలా తీసుకోవాలి?

అవిసె గింజల పూర్తి ప్రయోజనాలను పొందడానికి, వాటిని సరైన రూపంలో తీసుకోవడం ముఖ్యం. మొత్తం గింజలు జీర్ణం కావడం కష్టం కాబట్టి, వాటిని పొడి చేసి తీసుకోవడం ఉత్తమం. ఈ పొడిని స్మూతీలు, పెరుగు, సలాడ్‌లు లేదా చపాతీ పిండిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1-2 టీస్పూన్ల అవిసె గింజల పొడి తీసుకోవడం సురక్షితం మరియు ప్రయోజనకరం. అయితే, మధుమేహ మందులు తీసుకునే వారు లేదా రక్తపోటు సమస్యలు ఉన్నవారు ఈ గింజలను ఆహారంలో చేర్చే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది, ఎందుకంటే అవిసె గింజలు కొన్ని మందులతో సంకర్షణ చెందవచ్చు

# మామిడి పండు తొక్కలో షాకింగ్ బెనిఫిట్స్ దీంతో ఏమేం చేయొచ్చో తెలిస్తే ఇంకెప్పుడూ పడేయరు



వేసవిలో దొరికే మ్యాజికల్ ఫ్రూట్ ఏది అంటే మామిడి పళ్లే అంటారు. రుచికి రుచి ఆరోగ్యానికి ఆరోగ్యం ఇవ్వడమే కాకుండా దీని వల్ల ఇంకా ఎన్నో ప్రయోజనాలున్నాయి. మామిడి పండు తినేసి తొక్కను పడేస్తుంటాం. కానీ, తొక్కతో కూడా కొన్ని రుచికరమైన రెసిపీలను తయారు చేయొచ్చు. దీని రుచి పండు రేంజ్ కు ఏమాత్రం తీసిపోదు. అవేంటో చూద్దాం.. మామిడి సీజన్‌లో మనం ఎక్కువగా పండు గుజ్జును ఆస్వాదిస్తాం, కానీ తొక్కలను విసిరేస్తాం. అయితే, ఈ మామిడి తొక్కలతో రుచికరమైన సృజనాత్మక వంటకాలను తయారు చేయడానికి ఏడు సులభమైన రెసిపీలను పరిచయం చేస్తుంది. చట్నీలు, జామ్‌లు, రిఫ్రెషింగ్ డ్రింక్స్ మరియు స్వీట్‌ల వరకు, ఈ రెసిపీలు వంటగదిలో సమయాన్ని ఆదా చేస్తూ కొత్త రుచులను అందిస్తాయి. ఈ వంటకాలు సాధారణ పదార్థాలతో తయారవుతాయి, ఆరోగ్యానికి మేలు చేస్తాయి ఆహార వృథాను తగ్గిస్తాయి.

### మామిడి తొక్క చట్నీ

మామిడి తొక్కలతో స్పైసీ చట్నీ తయారు చేయడం ఒక అద్భుతమైన ఆలోచన. తొక్కలను చిన్న ముక్కలుగా కట్ చేసి, వెల్లుల్లి, ఆవాలు, ఎండుమిర్చి, కొద్దిగా చక్కెరతో కలిపి వేడి నూనెలో వేయించితే రుచికరమైన చట్నీ సిద్ధమవుతుంది. ఈ చట్నీ అన్నం, ఇడ్లీ, దోసెలతో సర్వింగ్ చేయడానికి అనువైనది మరియు తొక్కల్లోని ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది.

### మామిడి తొక్క జామ్

మామిడి తొక్కలను ఉపయోగించి తీపి జామ్ తయారు చేయడం మరొక సులభమైన రెసిపీ. తొక్కలను బాగా కడిగి, మెత్తగా గ్రైండ్ చేసి, చక్కెర, నిమ్మరసంతో కలిపి మందమైన అంటున ఉడికించాలి. ఈ జామ్ రొట్టె, చపాతీ లేదా టోస్ట్‌పై స్ప్రెడ్ చేసి ఆస్వాదించవచ్చు. ఇది తొక్కల్లోని విటమిన్ సి యాంటీఆక్సిడెంట్లను సంరక్షిస్తూ రుచిని అందిస్తుంది.

### మామిడి తొక్క టీ

మామిడి తొక్కలతో రిఫ్రెషింగ్ టీ తయారు చేయడం ఆరోగ్యానికి మేలు చేసే ఆలోచన. తొక్కలను ఎండబెట్టి, మెత్తగా పొడి చేసి, వేడి నీటిలో వేసి కాసేపు ఉడకనివ్వాలి. ఈ టీకి కొద్దిగా తేనె లేదా చక్కెర జోడించి సిప్ చేయవచ్చు. ఈ హెర్బల్ టీ శరీరంలోని విష పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

### మామిడి తొక్క పచ్చడి

మామిడి తొక్కలతో సాంప్రదాయ పచ్చళ్లు తయారు చేయడం ఆహార ప్రియులకు అద్భుతమైన ఎంపిక. తొక్కలను చిన్న ముక్కలుగా కట్ చేసి, ఆవాలు పొడి, ఉప్పు, మిరప పొడి, నూనెతో కలిపి కొన్ని రోజులు ఎండలో ఉంచితే రుచికరమైన అచార్ సిద్ధమవుతుంది. ఈ అచార్ భోజనానికి అదనపు రుచిని జోడిస్తుంది మరియు ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది.

### మామిడి తొక్క స్మూతీ

మామిడి తొక్కలతో ఆరోగ్యకరమైన స్మూతీ తయారు చేయడం సులభమైన రిఫ్రెషింగ్ రెసిపీ. తొక్కలను బాగా కడిగి, పెరుగు, తేనె, మరియు ఇతర పండ్లతో కలిపి బ్లెండ్ చేయాలి. ఈ స్మూతీ విటమిన్లు మరియు ఫైబర్‌తో నిండి ఉంటుంది, ఉదయం లేదా సాయంత్రం స్నాక్‌గా ఆదర్శంగా ఉంటుంది.

### మామిడి తొక్క క్యాండీ

మామిడి తొక్కలతో తీపి క్యాండీ తయారు చేయడం పిల్లలు మరియు పెద్దలకు ఇష్టమైన ట్రీట్. తొక్కలను సన్నగా కట్ చేసి, చక్కెర సిరప్‌లో ఉడికించి, ఎండబెట్టాలి. ఈ క్యాండీ సహజమైన తీపిని అందిస్తుంది మరియు ఆరోగ్యకరమైన స్నాక్‌గా ఉపయోగపడుతుంది.

# ఇవి మీ ఇంట్లో ఉంటే అదృష్టం మీ వెంటే ఇక తిరుగులేదు డబ్బే డబ్బు

ఇంట్లో చేపల్ని పెంచే అలవాటు చాలా మందిలో ఉంటుంది. ముఖ్యంగా అక్వేరియంలో రంగు రంగుల చేపలు ఉండటం చూడటానికి బాగుంటుంది. కానీ కొన్ని ప్రత్యేకమైన చేపలు ఉంటే అదృష్టం కూడా కలిసివస్తుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. డ్రాగన్ ఫిష్ ఇంట్లో పెంచితే మంచి ఫలితాలు వస్తాయని నమ్మకం ఉంది. వాస్తు ప్రకారం ఈ చేప సంపదను ఆకర్షిస్తుందని చెబుతారు. దాంతో పాటు ఇంట్లో శ్రేయస్సు పెరుగుతుంది. గోల్డ్ ఫిష్ ఉండటం వల్ల ఇంట్లో ప్రశాంతత వస్తుంది. అదృష్టం కూడా కలుగుతుంది. దీని వల్ల ధనసంపత్తి పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు రావు అని కూడా అంటున్నారు. బ్లాక్ మూర్ గోల్డ్ ఫిష్.. ఇది ఇంట్లో ఉన్నప్పుడు పాజిటివ్ ఎనర్జీ పెరుగుతుంది. చెడు దృష్టి ప్రభావం తగ్గుతుంది. ప్రశాంతతతో పాటు ఇంట్లో మంచి వాతావరణం ఏర్పడుతుంది. అదృష్టం కలగడం సహజమే అని అంటున్నారు. కోయ్ ఫిష్ ఇంట్లో పెంచితే అదృష్టం వస్తుందని నమ్మకం ఉంది. ఇది పాజిటివ్ శక్తిని తీసుకురాగలదు. ఈ చేప ధన లాభానికి తోడ్పడుతుంది. ఇల్లు ఆనందంగా మారుతుంది. ఫ్లవర్ హార్న్ ఫిష్.. ఈ చేపల్ని ఇంట్లో పెంచితే అదృష్టం చేకూరుతుంది. ఫెంగ్ షుయ్ లో కూడా ఈ చేపలను మంచి సంకేతంగా చెబుతారు. ఇది ఇంటికి శాంతిని తీసుకురాగలదు. మొల్లిస్ చేపలు.. నలుపు రంగు లేదా సిల్వర్ రంగులో ఉండే మొల్లిస్ చేపలు ఇంట్లో ఉన్నప్పుడు సానుకూల శక్తి చుట్టూ వ్యాపిస్తుంది. ఇంట్లో నిండుగా శుభ వాతావరణం ఏర్పడుతుంది. ఆర్థిక సమస్యలు తగ్గుతాయని చెబుతారు. ఏంజెల్ చేపలు ఇంట్లో ఉంటే మంచి అందం వస్తుంది. ఇంకా ప్రశాంతంగా అనిపిస్తుంది. అదృష్టం కూడా వస్తుందంటారు. వీటిని ఇంట్లో ఉంచితే వాతావరణం కూడా కూల్‌గా ఉంటుందట. బెట్టా ఫిష్ చాలా అందంగా కనిపిస్తాయి. ఈ చేప ధైర్యానికి ప్రతీకగా చెప్పబడుతుంది. ఇంట్లో ఉండటం వల్ల ధైర్యంగా ఉండే శక్తి పెరుగుతుంది. అదృష్టం



కూడా వెంట పడుతుంది. సానుకూలత చుట్టూ ఏర్పడుతుంది. ఇలాంటి చేపలను ఇంట్లో పెంచితే మనసుకు శాంతి, డబ్బు లాభం, అదృష్టం కలుగుతాయని చాలా మంది నమ్ముతారు. కానీ వాటిని బాగా చూసుకోవాలి. వాటికి కావలసిన శుభ్రత, తిండి పెట్టాలి. అప్పుడే ఆ మంచి ఫలితాలు నిజంగా వస్తాయి.

# ఈ పండ్లు చిన్నగున్నా మీ చర్మాన్ని మాత్రం



# యవ్వనంగా ఉంచుతాయి

వేసవి కాలంలో చర్మం బాగా ప్రభావితమవుతుంది. ఎక్కువ ఉష్ణోగ్రతల వల్ల చర్మం పొడిబారిపోయి మంట వస్తుంది. కానీ సరైన ఆహారం తీసుకుంటే చర్మాన్ని చల్లబరచుకోవచ్చు. వేసవిలో శరీరం హైడ్రేట్ గా ఉండటం చాలా అవసరం. అలాంటి తేమ ఉండే ఆహారాలు తీసుకుంటే చర్మం మెరిసిపోతుంది. ఎండకు తట్టుకోగల శక్తి కూడా పెరుగుతుంది. పుచ్చకాయ వేసవిలో అత్యంత ముఖ్యమైన పండు. ఇది శరీరానికి తేమను అందిస్తుంది. ఇందులో విటమిన్-ఎ, బి, సి ఉంటాయి. ఇవి చర్మాన్ని తాజాగా ఉంచుతాయి. వేసవిలో ఎక్కువ చెమట వస్తుంది. అప్పుడు ఈ పండు తినడం వల్ల శరీరంలోని నీరు తగ్గకుండా ఉంటుంది. చర్మం పొడిబారకుండా ఉండి ఆరోగ్యంగా కనిపిస్తుంది. టమాటోలో లైకోపీన్ అనే ముఖ్యమైన పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని ఎండ నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. రోజూ టమాటోను ఆహారంలో భాగంగా తీసుకుంటే చర్మం మెరుస్తూ ఉంటుంది. బయట తిరిగే వారు దీన్ని తప్పకుండా తీసుకోవాలి. ఇది సహజమైన సన్ స్క్రీన్ లా పని చేస్తుంది. పెరుగు తినడం వల్ల కడుపు శుద్ధి అవుతుంది. ఇందులో ఉండే ప్రోబయోటిక్స్ వల్ల గట్ కి మేలు కలుగుతుంది. ఇది శరీరంపై మంచి ప్రభావం చూపుతుంది. కడుపు శుద్ధి అవడం వల్ల చర్మం మీద కూడా ప్రకాశం కనిపిస్తుంది. వేసవిలో రోజూ పెరుగు తినడం వల్ల శరీరం చల్లగా ఉండి చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. బెర్రీ పండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ అనే హానికర పదార్థాలను తగ్గిస్తాయి. చర్మాన్ని లోపల నుంచి రక్షిస్తాయి. ఇంకా ఈ పండ్ల వల్ల చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. కొల్లాజెన్ పెరగడం వల్ల చర్మం గట్టిగా మెరుస్తూ ఉంటుంది. యవ్వనంగా కనిపించడానికి బెర్రీలు సహాయపడతాయి. దోసకాయ తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. ఇందులో సిలికా అనే పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. వేసవిలో చర్మం మంటగా అనిపించొచ్చు. అలాంటి సమయంలో దోసకాయ తినడం వల్ల చర్మం ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది శరీరానికి సహజ చల్లదనం ఇచ్చే ఆహారం. వేసవిలో సరైన ఆహారంతో పాటు శుద్ధమైన నీరు తాగడం కూడా అవసరం. ఎండలో ఎక్కువ సమయం గడపడం తగ్గించాలి. తేమ ఉండే ఆహారాలు, తాజా పండ్లు, కూరగాయలు తినాలి. ఇవి చర్మాన్ని లోపల నుంచి బలంగా ఉంచుతాయి.



# అందగత్తెల ఆనందం కోసం అదిరిపోయే లుక్ కొత్తరూపు దిద్దుకున్న చారిత్రక నిర్మాణాలు

మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ ఆతిథ్య మిస్తుంది.. ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న విశ్వ వ్యాప్త అందగత్తెలు తెలంగాణలోని వివిధ ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాలను సందర్శించనున్నారు.. రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన యునెస్కో గుర్తింపుపొందిన నిర్మాణం రామప్ప, వేయి స్తంభాలగుడి ఖిలా వరంగల్ సందర్శనకు వస్తుండడంతో అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.. ఆ చారిత్రక నిర్మాణాలను చూసి సుందరీమణులు వాహ్ అనిపించేలా కొత్త రూపుదిద్దుకున్నాయి.. విద్యుత్ దీపాల కాంతులతో వెలిగిపోతున్నాయి.. అందగత్తలను మించిన అందంతో మురిసిపోతున్న ఆ చారిత్రక నిర్మాణాలు ఎలా దగదగలాడుతున్నాయో ఓ లుక్కేయండి మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ గడ్డ వేదిక అయింది.. హైదరాబాద్ మహానగరం ఇప్పటికే విశ్వసుందరులను అబ్బురపరిచేలా కొత్త రూపుదిద్దుతుంది..ఆతిధ్యం అదరహో అనిపించింది.. ఇక ఆ సుందరిమణులు తెలంగాణ లోని ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాల సందర్శనకు రూట్ మ్యాప్ రెడీ అవ్వడంతో అక్కడ చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి సుందరీమణుల రాక కోసం సర్వం సిద్ధమైంది..14 వ తేదీన 116 దేశాలకు చెందిన అందబామలు ఓరుగల్లు కు రాబోతున్నారు.. కాకతీయ వాసరత్వ సంపద వేయి స్తంభాలగుడి, రామప్ప, కిలా వరంగల్ పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారు..

### వేసవిలో పూల్ మఖానాని ఇలా తింటే బోలెడన్నీ బెనిఫిట్స్..!

వారికి ఘనస్వాగతం పలికి అబ్బురపోయేలా ఏర్పాట్లు చేస్తున్నారు..భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.. ఖిలా వరంగల్ కోట, రామప్ప, వేయి స్తంభాలగుడి విద్యుత్ దీపాల కాంతులతో వెలిగి పోతున్నాయి.. ఖిలా వరంగల్ కోట లో సౌండ్స్ అండ్ లైటింగ్ షో ఏర్పాటు చేశారు. 116 దేశాలకు చెందిన అందమైనబామలు ప్రత్యేక వాహనాలలో 14 వ తేదీ సాయంత్రం హనుమకొండ కు చేరుకుంటారు..హనుమకొండ హరిత కాకతీయ హోటల్ లో కొంతసేపు విశ్రాంతి తీసుకొని అక్కడి సాయంత్రం 5 గంటలకు రెండు బృందాలుగా విడిపోతారు.. ఒక గ్రూప్ యూనిస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం సందర్శకు వెళ్తుంది.. మరో గ్రూప్ వేయి స్తంభాల గుడి, ఖిలా వరంగల్ కోట సందర్శిస్తారు.. సుందరిమణులు సందర్శించిన పర్యాటక ప్రదేశాలన్నీ ఇప్పుడు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.. ప్రత్యేక మెనూ తో వంటకాలను రెడీ చేస్తున్నారు.. మరోవైపు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు..

# షుగర్ ఉన్నవారు రోజూ కొబ్బరి నీళ్లు తాగితే ఏమౌతుందో తెలుసా



కొబ్బరి నీళ్లు శరీరానికి శక్తిని అందించే ప్రకృతిసిద్ధమైన డ్రింక్. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, ఎలక్ట్రోలైట్స్, కరిగే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడతాయి. వేసవి కాలంలో లేదా శ్రమ ఎక్కువగా చేసినప్పుడు కొబ్బరి నీళ్లు తాగితే శరీరానికి ఉత్సాహం లభిస్తుంది. అయితే మధుమేహం ఉన్నవారికి ఇది పూర్తిగా మంచిదా..? అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. కొబ్బరి నీళ్లలో సహజంగా ఉండే ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి చక్కెర పదార్థాల ప్రభావం మీద శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఎందుకంటే కొబ్బరి నీళ్లు తాగిన కొద్దిసేపటికే రక్తంలో చక్కెర స్థాయి కొంత మేర పెరిగే అవకాశం ఉంటుంది. కొబ్బరి నీటిలో తక్కువ కేలరీలు ఉన్నా.. ఒక్క కప్పు అంటే సుమారుగా 240 మిల్లీలీటర్లలో 6 నుంచి 7 గ్రాముల వరకు సహజ చక్కెరలు ఉండే అవకాశం ఉంటుంది. అయితే దీని గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా కాకుండా.. తక్కువ వేగంతో పెంచుతుంది. ఇదే కారణంగా కొబ్బరి నీటిని మితంగా తీసుకుంటే మధుమేహం ఉన్నవారికి పెద్ద హానీ కలగదు. మధుమేహం ఉన్నవారు కొబ్బరి నీళ్లను పూర్తిగా మానుకోవాల్సిన అవసరం లేదు. కానీ మితంగా తీసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా వ్యాయామం చేసిన తర్వాత లేదా శరీరం నీటిని కోల్పోయినప్పుడు కొబ్బరి నీళ్లను తీసుకుంటే అది శక్తిని అందించడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులో ఉండే పొటాషియం రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. దీనివల్ల హృదయ ఆరోగ్యానికి కూడా ఇది మేలు చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల శరీరంలో ఉన్న హానికరమైన మూలకాలను తొలగించడంలో ఇది సహకరిస్తుంది. ఇది

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 16 - 05 - 2025

# ప్రయాణికులకు అలర్ట్ ఆరు ప్రధాన నగరాలకు విమానాలు రద్దు




భద్రతా కారణాల దృష్ట్యా ఎయిర్ ఇండియా మే 13, 2025న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు వెళ్లే అన్ని విమానాలను రద్దు చేసింది. ఇటీవలి పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత ఈ విమానాశ్రయాలన్నీ ఇటీవల తిరిగి ప్రారంభమయ్యాయి. పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో, భారత విమానయాన సంస్థలు ప్రయాణీకులకు కీలక సూచనలు జారీ చేశాయి. భద్రతా కారణాల రీత్యా పలు విమానాలు రద్దు చేస్తున్నట్లు తెలిపింది. అలాగే, ప్రయాణీకులు చెక్ ఇన్ కోసం మూడు గంటలు ముందుగానే ఎయిర్ పోర్ట్‌కు చేరుకోవాలని ఎయిర్ ఇండియా ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. భారత్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నందున, దేశవ్యాప్తంగా విమానాశ్రయాలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ నేపథ్యంలో 75 నిముషాల ముందే చెక్ ఇన్ క్లోజ్ అవుతుందని ఎయిర్ ఇండియా తెలిపింది. ప్రయాణీకులు భద్రతా తనిఖీలు చెక్ ఇన్ ఫార్మాలిటీప్ పూర్తి చేసుకోవడానికి సమయానికి ముందే తమ తమ విమానాశ్రయాలకు చేరుకోవాలని ఎయిర్ ఇండియా, ఇండిగోతో పాటు స్పైస్‌జెట్ విజ్ఞప్తి చేశాయి. మే 13న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను ఎయిర్ ఇండియా రద్దు చేసింది. సోమవారం రాత్రి 11:38 గంటలకు సోషల్ మీడియా పోస్ట్‌లో ఎయిర్ ఇండియా కంపెనీ ఒక ప్రకటనలో, కొత్త పరిణామాల దృష్ట్యా, ప్రయాణికుల భద్రతను అత్యంత ప్రాధాన్యతగా పరిగణిస్తున్నామన్నారు. జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను మే 13, 2025న రద్దు చేసినట్లు తెలిపింది. తమ బృందం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని ఎయిర్‌లైన్ తెలిపింది. భారత్-పాకిస్తాన్ మధ్య సైనిక వివాదం నేపథ్యంలో తాత్కాలికంగా మూసివేసిన తర్వాత సోమవారం పౌర విమానాల కోసం తిరిగి తెరిచిన విమానాశ్రయాలలో ఈ ఆరు విమానాశ్రయాలు ఉన్నాయి. అమృత్‌సర్‌లో ముందుజాగ్రత్త బ్లాక్‌అవుట్ చర్యలు అమలు చేసిన తర్వాత సోమవారం సాయంత్రం అమృత్‌సర్‌కు వెళ్లే ఇండిగో విమానం దేశ రాజధానికి తిరిగి వచ్చిందని వర్గాలు తెలిపాయి.

# ఒక మొబైల్ నంబర్‌కు ఎన్ని ఆధార్ కార్డులను లింక్ చేయవచ్చు




మొబైల్ నంబర్‌ను ఆధార్‌కు లింక్ చేయడం తప్పనిసరి. ఆధార్ సంబంధిత సేవలను పూర్తి చేయడంలో ఆధార్ కార్డును మరెవర ఉపయోగించకుండా నిరోధించడంలో మొబైల్ నంబర్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ పరిస్థితిలో ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే.. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ భారతదేశంలోని పౌరులకు ఆధార్ కార్డులను జారీ చేస్తుంది. ఈ ఆధార్ కార్డులో 12 అంకెల సంఖ్యలు ఉన్నాయి. ఆధార్ కార్డులో 12 అంకెల సంఖ్య మాత్రమే కాకుండా పేరు, చిరునామా, వయస్సు, లింగం, వేలిముద్రలు, ఐరిస్ వంటి ముఖ్యమైన వివరాలు కూడా ఉంటాయి. ఈ ఆధార్ కార్డు ఒక వ్యక్తి భారతీయ పౌరుడని నిర్ధారిస్తుంది. దీని కారణంగా భారతదేశంలో ఆధార్ కార్డును వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు.

### ఆధార్ కార్డుకు మొబైల్ నంబర్‌ను లింక్ చేయడం ఎందుకు అవసరం?

మొబైల్ నంబర్‌ను ఆధార్‌కు లింక్ చేయడం తప్పనిసరి. ఆధార్ సంబంధిత సేవలను పూర్తి చేయడంలో ఆధార్ కార్డును మరెవరూ ఉపయోగించకుండా నిరోధించడంలో మొబైల్ నంబర్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ పరిస్థితిలో ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే లింక్ చేయడం సాధ్యమేనా అని చాలా మంది ఆలోచిస్తున్నారు. ఈ సందర్భంలో ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే లింక్ చేయవచ్చా? లేదా ఒకే మొబైల్ నంబర్‌కు ఒకటి కంటే ఎక్కువ ఆధార్ కార్డులను లింక్ చేయవచ్చా? అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. ఇప్పుడు దాని గుర్తించి తెలుసుకుందాం.

### ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే లింక్ చేయవచ్చా?

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ నిబంధనల ప్రకారం.. ఒక మొబైల్ నంబర్‌కు బహుళ ఆధార్ కార్డులను లింక్ చేయడానికి అనుమతి ఉంది. కానీ దానిపై కొన్ని పరిమితులు ఉన్నాయి. ఒకే కుటుంబ సభ్యులు తమ ఆధార్ కార్డులను ఒకే మొబైల్ నంబర్‌కు లింక్ చేసుకోవచ్చు. ఉదాహరణకు, పిల్లలు తమ ఆధార్ కార్డులను వారి తండ్రి లేదా తల్లి మొబైల్ నంబర్‌కు లింక్ చేయవచ్చు. అదేవిధంగా కుటుంబ సభ్యులు ఏ కుటుంబ సభ్యుడి ఆధార్ కార్డులను ఏ మొబైల్ నంబర్‌కైనా లింక్ చేయవచ్చు. కుటుంబ సభ్యులు కాని స్నేహితులు సహా ఎవరి ఆధార్ కార్డులను మొబైల్ నంబర్‌కు లింక్ చేయడానికి అనుమతి లేదు.

# ఫ్లైఓవర్ ఓవర్ బ్రిడ్జి ఈ రెండింటి మధ్య తేడా ఏమిటి



ఫ్లైఓవర్ అనేది రోడ్లు లేదా రైల్వే లైన్లపై నిర్మించే ఒక రకమైన వంతెన. దీని ప్రధాన ఉద్దేశ్యం ట్రాఫిక్‌ను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా వెళ్లడం. ఒక రద్దీగా ఉండే కూడలి వద్ద చాలా.. మీరు కూడా రోజూ రోడ్లపై ప్రయాణిస్తుంటే ఫ్లైఓవర్, ఓవర్ బ్రిడ్జి వంటి పదాలను చాలాసార్లు విని ఉంటారు. చాలా సార్లు మనం ఈ రెండు పదాలను ఒకేలా భావిస్తాము. అలాగే తేడా తెలియకుండానే వాటిని ఉపయోగిస్తాము. కానీ ఫ్లైఓవర్, ఓవర్ బ్రిడ్జి రెండు వేర్వేరు విషయాలు, అవి కూడా వేర్వేరు అవసరాలకు అనుగుణంగా నిర్మిస్తారని మీకు తెలుసా? ఈ రెండింటి మధ్య అసలు తేడా ఏమిటి? అవి ఎక్కడ ఉపయోగిస్తారో తెలుసుకుందాం.

**ఫ్లైఓవర్ అంటే ఏమిటి?**

ఫ్లైఓవర్ అనేది రోడ్లు లేదా రైల్వే లైన్లపై నిర్మించే ఒక రకమైన వంతెన. దీని ప్రధాన ఉద్దేశ్యం ట్రాఫిక్‌ను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా వెళ్లడం. ఒక రద్దీగా ఉండే కూడలి వద్ద చాలా వాహనాలు వస్తూ పోతూ ఉంటాయి. ఒక ఫ్లైఓవర్ నిర్మిస్తే కొన్ని వాహనాలు కింద ఉన్న రోడ్డుపై నడుస్తూనే ఉంటాయి. కొన్ని వాహనాలు ఫ్లైఓవర్ మీదుగా వెళతాయి. దీనివల్ల కూడలి వద్ద ట్రాఫిక్ జామ్ సమస్య చాలా వరకు తగ్గుతుంది. ఫ్లైఓవర్లు సాధారణంగా సుదూర ట్రాఫిక్ కోసం నిర్మిస్తారు. అలాగే నగరాల్లో లేదా శివార్లలో ఉండవచ్చు. వాహనాలు త్వరగా, సురక్షితంగా వెళ్ళగలిగే విధంగా వీటిని రూపొందించారు.

**ఓవర్ బ్రిడ్జి అంటే ఏమిటి?**

ఓవర్ బ్రిడ్జి కూడా ఒక రకమైన వంతెన. కానీ దాని ప్రధాన విధి రోడ్డు లేదా రైల్వే లైన్ మీదుగా పాదచారులకు లేదా తక్కువ వేగంతో ప్రయాణించే వాహనాలకు మార్గాన్ని అందించడం. రైల్వే స్టేషన్ల దగ్గర పాదచారుల కోసం నిర్మించిన వంతెనలను మీరు తరచుగా చూసి ఉండవచ్చు. అవి ఓవర్ బ్రిడ్జిలు. భద్రతను నిర్ధారించడమే ఓవర్ బ్రిడ్జి ఉద్దేశ్యం. ఇది రద్దీగా ఉండే రోడ్లు లేదా ప్రమాదకరమైన రైల్వే లైన్లను దాటడానికి సురక్షితమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. ఓవర్‌బ్రిడ్జిలు సాధారణంగా ఫ్లైఓవర్‌ల కంటే చిన్నవిగా ఉంటాయి. పాదచారులు, సైక్లిస్టులకు వసతి కల్పించడానికి రూపొందించారు.

**గందరగోళం ఎందుకు వస్తుంది?**

గందరగోళానికి అతి పెద్ద కారణం ఏమిటంటే రెండూ భూమి నుండి ఎత్తులో నిర్మించి ఉంటాయి. అలాగే పైనుండి దాదాపు ఒకేలా కనిపిస్తాయి. కానీ మనం వాటి ఉపయోగం, నిర్మాణ స్థలాన్ని చూసినప్పుడు రెండింటికీ వేర్వేరు అవసరాలు, వేర్వేరు విధులు ఉన్నాయని స్పష్టమవుతుంది.

**నేటి స్మార్ట్ సిటీలలో రెండూ ముఖ్యమైన పాత్ర:**

దేశంలో పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ దృష్ట్యా, ప్రభుత్వం ప్రతి పెద్ద నగరంలో ఫ్లైఓవర్లు, ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తోంది. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా సమయం కూడా ఆదా అవుతుంది. ఫ్లైఓవర్లు నగరాలకు వేగాన్ని పెంచుతుండగా, ఓవర్ బ్రిడ్జిలు రైల్వే గేట్లు, సాధారణ అడ్డంకులను దాటడానికి సురక్షితమైన మార్గాలను అందిస్తాయి.

# క్రమంగా దిగి వస్తున్న పసిడి వెండి ధరలు నేడు ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయంటే





అంతర్జాతీయ మార్కట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది. ఈ నేపథ్యంలో మే 13 తేదీ మంగళవారం తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాల్లో సహా దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. అంతర్జాతీయ మార్కట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది. ఈ నేపథ్యంలో మే 13 తేదీ మంగళవారం తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాల్లో సహా దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. ఈరోజు మంగళవారం మే 13 వ తేదీన తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరమైన హైదరాబాద్ లో ప్యూర్ గోల్డ్ అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.96,870లు గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 88,790లు గా కొనసాగుతోంది. అయితే ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విశాఖ పట్నం, విజయవాడ, పొద్దుటూరు, వరంగల్ ల్లో కూడా కొనసాగుతున్నాయి.

**దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో పసిడి ధరలు**

చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ ఆర్ధిక రాజధాని ముంబయిలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88 940లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 97,020లు గా కొనసాగుతోంది. కోల్ కతా లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. బెంగళూరు లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. కేరళ లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది.

**దేశ వ్యాప్తంగా వెండి ధరలు:**

బంగారం బాటలోనే పయనిస్తూ వెండి ధరలు కూడా దిగి వస్తున్నాయి. వరసగా కొన్ని రోజులుగా వెండి ధర నేల చూపు చూస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మార్కెట్ లో నిన్నటి తో పోలిస్తే ఈ రోజు కిలో వెండి ధర వంద రూపాయలు తగ్గింది. దీంతో ఈ రోజు కిలో వెండి ధర రూ. 1,08,900లు గా కొనసాగుతోంది.

# ఈ కార్లలో మరింత భద్రం ఈ చిన్న కార్లలో కూడా 5 భద్రతా ఫీచర్స్ అవేంటంటే












మారుతి సుజుకి ఇండియా ఇప్పుడు తన కార్లలో భద్రతపై దృష్టిని పెంచింది. ఇప్పుడు కంపెనీ ప్రతి చిన్న కారులో 5 ముఖ్యమైన భద్రతా లక్షణాలను అందించాలని ప్రకటించింది. ఇందులో మారుతి అరీనాలో అందుబాటులో ఉన్న వాగన్‌ఆర్, ఆల్టో కె10, సెలెరియో, ఈకో వంటి అన్ని కార్లు ఉన్నాయి.. ప్రతి కారులో 6 ఎయిర్‌బ్యాగ్‌లు: మారుతి సుజుకి ఇండియా సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఇప్పుడు దాని అన్ని చిన్న కార్లు 6 ఎయిర్‌బ్యాగ్‌లతో ప్రామాణికంగా వస్తాయని తెలిపింది. అంటే మీరు కారు బేస్ మోడల్‌ను కొనుగోలు చేసినా, మీకు ఖచ్చితంగా 6 ఎయిర్‌బ్యాగ్‌లు లభిస్తాయి. ఇది కారు భద్రతా లక్షణాలకు తాజా అదనంగా ఉంది. ప్రతి కారులో 6 ఎయిర్‌బ్యాగ్‌లు: మారుతి సుజుకి ఇండియా సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఇప్పుడు దాని అన్ని చిన్న కార్లు 6 ఎయిర్‌బ్యాగ్‌లతో ప్రామాణికంగా వస్తాయని తెలిపింది. అంటే మీరు కారు బేస్ మోడల్‌ను కొనుగోలు చేసినా, మీకు ఖచ్చితంగా 6 ఎయిర్‌బ్యాగ్‌లు లభిస్తాయి. ఇది కారు భద్రతా లక్షణాలకు తాజా అదనంగా ఉంది.

1 / 5

తన కార్ల భద్రతకు సంబంధించి కంపెనీ తీసుకున్న ఈ చర్య దేశంలో కార్ల భద్రతకు సంబంధించి వినియోగదారులలో పెరుగుతున్న డిమాండ్, అవగాహనను చూపుతుంది. అదే సమయంలో మార్కెట్లో ఉండటానికి, కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా మారడానికి కంపెనీ నిబద్ధతను కూడా ఇది సూచిస్తుంది. తన కార్ల భద్రతకు సంబంధించి కంపెనీ తీసుకున్న ఈ చర్య దేశంలో కార్ల భద్రతకు సంబంధించి వినియోగదారులలో పెరుగుతున్న డిమాండ్, అవగాహనను చూపుతుంది. అదే సమయంలో మార్కెట్లో ఉండటానికి, కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా మారడానికి కంపెనీ నిబద్ధతను కూడా ఇది సూచిస్తుంది.

2 / 5

భారతదేశంలో హై-స్పీడ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, హైవేలు వేగంగా నిర్మాణం అవుతున్నాయి. మారుతి సుజుకి ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సేల్స్ అండ్ మార్కెటింగ్) పార్థో బెనర్జీ అన్నారు. ఇంతకు ముందు ఎప్పుడూ లేనట్లుగా కారు లోపల మరిన్ని భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. అందువల్ల కంపెనీ ఇప్పుడు వ్యాగన్ ఆర్, ఆల్టో కె10, సెలెరియో, ఈకోలలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణికంగా అందించాలని నిర్ణయించింది. భారతదేశంలో హై-స్పీడ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, హైవేలు వేగంగా నిర్మాణం అవుతున్నాయి. మారుతి సుజుకి ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సేల్స్ అండ్ మార్కెటింగ్) పార్థో బెనర్జీ అన్నారు. ఇంతకు ముందు ఎప్పుడూ లేనట్లుగా కారు లోపల మరిన్ని భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. అందువల్ల కంపెనీ ఇప్పుడు వ్యాగన్ ఆర్, ఆల్టో కె10, సెలెరియో, ఈకోలలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణికంగా అందించాలని నిర్ణయించింది.

3 / 5

ఆ కంపెనీ తన అరీనా నెట్‌వర్క్ ద్వారా వ్యాగన్ ఆర్, ఆల్టో కె10, సెలెరియో, ఈకో వంటి మోడళ్లను విక్రయిస్తుంది. నెక్సా నెట్‌వర్క్ ద్వారా ఇది బాలెనో, గ్రాండ్ విటారా, ఇన్విక్టో వంటి ప్రీమియం మోడళ్లను విక్రయిస్తుంది. నెక్సా బ్రాండ్ కింద విక్రయించే అనేక మోడళ్ల కార్లు ఇప్పటికే 6-ఎయిర్‌బ్యాగ్ సౌకర్యాన్ని కలిగి ఉన్నాయి ఆ కంపెనీ తన అరీనా నెట్‌వర్క్ ద్వారా వ్యాగన్ ఆర్, ఆల్టో కె10, సెలెరియో, ఈకో వంటి మోడళ్లను విక్రయిస్తుంది. నెక్సా నెట్‌వర్క్ ద్వారా ఇది బాలెనో, గ్రాండ్ విటారా, ఇన్విక్టో వంటి ప్రీమియం మోడళ్లను విక్రయిస్తుంది. నెక్సా బ్రాండ్ కింద విక్రయించే అనేక మోడళ్ల కార్లు ఇప్పటికే 6-ఎయిర్‌బ్యాగ్ సౌకర్యాన్ని కలిగి ఉన్నాయి

4 / 5

ఇప్పుడు ఈ 5 భద్రతా లక్షణాలు: 6 ఎయిర్‌బ్యాగ్‌ల జోడింపుతో ప్రజలు ఇప్పుడు మారుతి సుజుకి కార్లలో 5 ముఖ్యమైన భద్రతా ఫీచర్స్‌ను పొందుతారు. ఫీచర్లలో ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్ ఎలక్ట్రానిక్ బ్రేక్‌ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్ హిల్ హోల్డ్ అసిస్ట్ ఉంటాయి. ఇది కాకుండా 3-పాయింట్ సీట్ బెల్ట్, సీట్ బెల్ట్ రిమైండర్ వంటి ఫీచర్లు కూడా మారుతి కార్లలో అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు ఈ 5 భద్రతా లక్షణాలు: 6 ఎయిర్‌బ్యాగ్‌ల జోడింపుతో ప్రజలు ఇప్పుడు మారుతి సుజుకి కార్లలో 5 ముఖ్యమైన భద్రతా ఫీచర్స్‌ను పొందుతారు. ఫీచర్లలో ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్ ఎలక్ట్రానిక్ బ్రేక్‌ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్ (%జుదీణ%), హిల్ హోల్డ్ అసిస్ట్ ఉంటాయి. ఇది కాకుండా 3-పాయింట్ సీట్ బెల్ట్, సీట్ బెల్ట్ రిమైండర్ వంటి ఫీచర్లు కూడా మారుతి కార్లలో అందుబాటులో ఉన్నాయి.

# సేవల్లో అంతరాయం వినియోగదారుల ఇబ్బందులు




Paytm Google Pay PhonePe

చెల్లింపులు విఫలమైన లేదా ఆలస్యమైనట్లు నివేదించే వినియోగదారుల నుండి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు ఫిర్యాదులతో నిండిపోయాయి. సర్వీస్ అంతరాయాలను పర్యవేక్షించే డౌన్‌డెటెక్టర్, అదే సమయంలో నివేదికలలో పెరుగుదలను నమోదు చేసింది. సాంకేతిక సమస్యలను పేర్కొంటూ ఒక సందేశాన్ని ప్రదర్శించింది.. వంటి ప్రధాన యాప్‌లలో చెల్లింపు సేవలు ఇప్పుడు పునరుద్ధరించారు. అయితే సోమవారం సాయంత్రం భారతదేశం అంతటా అంతరాయం ఏర్పడి వినియోగదారులు లావాదేవీలను పూర్తి చేయలేకపోయారు. ఇది ఒక నెలలోపు మూడవసారి ఇటువంటి అంతరాయం ఏర్పడింది. ఇది డిజిటల్ చెల్లింపుల విశ్వసనీయత గురించి కొత్త ఆందోళనలను రేకెత్తిస్తోంది. వంటి ప్రధాన యాప్‌లలో చెల్లింపు సేవలు ఇప్పుడు పునరుద్ధరించారు. అయితే సోమవారం సాయంత్రం భారతదేశం అంతటా అంతరాయం ఏర్పడి వినియోగదారులు లావాదేవీలను పూర్తి చేయలేకపోయారు. ఇది ఒక నెలలోపు మూడవసారి ఇటువంటి అంతరాయం ఏర్పడింది. ఇది డిజిటల్ చెల్లింపుల విశ్వసనీయత గురించి కొత్త ఆందోళనలను రేకెత్తిస్తోంది.

1 / 5


చెల్లింపులు విఫలమైన లేదా ఆలస్యమైనట్లు నివేదించే వినియోగదారుల నుండి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు ఫిర్యాదులతో నిండిపోయాయి. సర్వీస్ అంతరాయాలను పర్యవేక్షించే డౌన్‌డెటెక్టర్, అదే సమయంలో నివేదికలలో పెరుగుదలను నమోదు చేసింది. సాంకేతిక సమస్యలను పేర్కొంటూ ఒక సందేశాన్ని ప్రదర్శించింది. చెల్లింపులు విఫలమైన లేదా ఆలస్యమైనట్లు నివేదించే వినియోగదారుల నుండి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు ఫిర్యాదులతో నిండిపోయాయి. సర్వీస్ అంతరాయాలను పర్యవేక్షించే డౌన్‌డెటెక్టర్, అదే సమయంలో నివేదికలలో పెరుగుదలను నమోదు చేసింది. సాంకేతిక సమస్యలను పేర్కొంటూ ఒక సందేశాన్ని ప్రదర్శించింది.

2 / 5

అయితే వినియోగదారులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొన్నారు. ఈ అంతరాయం చాలా మంది వ్యాపారులు, వినియోగదారులను పీక్ అవర్స్ సమయంలో ప్రభావితం చేసింది. దీని వలన విస్తృతమైన అసౌకర్యం ఏర్పడింది. అయితే వినియోగదారులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొన్నారు. ఈ అంతరాయం చాలా మంది వ్యాపారులు, వినియోగదారులను పీక్ అవర్స్ సమయంలో ప్రభావితం చేసింది. దీని వలన విస్తృతమైన అసౌకర్యం ఏర్పడింది.

3 / 5

ఆ తర్వాత ఫోన్‌పే (గతంలో ట్విట్టర్)లో అంతరాయం ఏర్పడటానికి గల కారణాన్ని వివరిస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. "గత వారం వివాదం తీవ్రమవడంతో ఫోన్‌పేలో తాము తమ నెట్‌వర్క్ ఫైర్‌వాల్‌పై సైబర్ భద్రతా చర్యలను పెంచుతూ చురుకైన కసరత్తులను ప్రారంభించామని కంపెనీ తెలిపింది. ఈ సాయంత్రం, మా అన్ని సేవలలో మా ట్రాఫిక్‌లో 100 శాతం కొత్త డేటా సెంటర్ ద్వారా సేవలు అందిస్తున్నామని, దృష్టవశాత్తు సోమవారం సాయంత్రం ట్రాఫిక్ గరిష్ట స్థాయికి చేరుకోవడంతో నెట్‌వర్క్ సామర్థ్యం తగ్గుదల కనిపించిందని తెలిపింది. ఆ తర్వాత ఫోన్‌పే (గతంలో ట్విట్టర్)లో అంతరాయం ఏర్పడటానికి గల కారణాన్ని వివరిస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. "గత వారం వివాదం తీవ్రమవడంతో ఫోన్‌పేలో తాము తమ నెట్‌వర్క్ ఫైర్‌వాల్‌పై సైబర్ భద్రతా చర్యలను పెంచుతూ చురుకైన కసరత్తులను ప్రారంభించామని కంపెనీ తెలిపింది. ఈ సాయంత్రం, మా అన్ని సేవలలో మా ట్రాఫిక్‌లో 100 శాతం కొత్త




డేటా సెంటర్ ద్వారా సేవలు అందిస్తున్నామని, దృష్టవశాత్తు సోమవారం సాయంత్రం ట్రాఫిక్ గరిష్ట స్థాయికి చేరుకోవడంతో నెట్‌వర్క్ సామర్థ్యం తగ్గుదల కనిపించిందని తెలిపింది.

4 / 5

దీని కారణంగా లావాదేవీలు విఫలమయ్యాయి. దీని కోసం క్షమాపణలు కోరుతున్నామని తెలిపింది. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తామని తెలిపింది. కూడా తన సేవలు ఇప్పుడు సజావుగా నడుస్తున్నాయని ద్వారా ధృవీకరించింది. దీని కారణంగా లావాదేవీలు విఫలమయ్యాయి. దీని కోసం క్షమాపణలు కోరుతున్నామని తెలిపింది. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తామని తెలిపింది. కూడా తన సేవలు ఇప్పుడు సజావుగా నడుస్తున్నాయని ద్వారా ధృవీకరించింది.



# అత్తా కోడళ్లంటే ఎలా ఉంటారు.?

**తెలుగు సీరియల్స్‌లో చూపించినట్లు**

**నిత్యం ఘర్షణలు.. కక్షలు.. పోటీతత్వమే గుర్తుకొస్తుంది కదా.?**

**కానీ బాలీవుడ్ నటి సమీరా రెడ్డి.. వాళ్లత్తమ్మ మంజ్రీ వార్దే..**

**ఈ స్టీరియోటైప్‌లను తుంగలో తొక్కి**

ఏంటి స్వాతి రెడ్డి పాటలో ఇంత మీనింగు ఉందా.. వామ్మో కళ్లల్లో నీళ్లు తెప్పించేసారు భయ్యా.. మీనింగ్ తెలిస్తే సచ్చిపోతాం ప్రేమ.. గౌరవం.. సహకారంతో నిండిన ఒక అద్భుతమైన బంధాన్ని నిర్మిస్తున్నారు. ట్రెండ్‌ను ఫాలో అవడం కాదు.. కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తున్న ఆధునిక అత్తా కోడళ్ల కథా కమామీషు.. లెట్స్ గో.!! ఈ జిరాక్స్ షాపు ఓనర్ తెలివితేటలు చూస్తే షాక్ అవ్వాల్సిందే.. ఇది ఎక్కడి పబ్లిసిటీ రా బాబు.. అసలు తగ్గేదేలే "అత్తమీది కోపం దుత్తమీద చూపించే కోడలు".. "కోడలు గృహ ప్రవేశంతో గంగా ప్రవేశం చేసే అత్త".. వంటి సామెతలు ఎన్నో విన్నాం. కానీ.. ఇక్కడ చెప్పుకోబోయే అత్తా కోడళ్లు అలా కాదు. వాళ్లెవరో అనామకులు కూడా కాదు. బాలీవుడ్ హీరోయిన్.. టాలెస్ట్ ఉమన్ సమీరా రెడ్డి అత్తాకోడళ్ల ముచ్చట.వావ్.. అచ్చం మనిషి మెదడులా ఆలోచించే కంప్యూటర్.. అమెరికన్ పరిశోధకుల సరికొత్త ఆవిష్కరణ!సాసీ సాసూ.. మెస్సీ మామా.. సమీరా వాళ్ల అత్త మంజ్రీ వార్దే వయసు 75 సంవత్సరాలు. ఆ వయసులో ఎలా ఉంటారో తెలుసు కదా? కానీ మంజ్రీ చాలా అప్డేటెడ్. ఈ తరం అమ్మాయిల్లా ఉంటుంది. చాలా యాక్టివ్ కూడా. ఒక రకంగా ఆమె ఒక మోడ్రన్ అత్త. సమీరా గురించయితే మనకు తెలిసిందే. వీళ్లిద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో మంచి కంటెంట్‌తో సందడి చేస్తుంటారు. "సాసీ సాసూ.. మెస్సీ మామా"గా న్‌స్టాలో ఫేమస్ వీళ్లు. మ్యాచింగ్ డ్రెస్ వేసుకోవడం నుంచి ఫుట్‌బాల్‌పై బాండింగ్ వరకు అత్తా కోడళ్లు అనేకన్నా ఫ్రెండ్స్ అనే విధంగా ఉంటాయి వీరి యాక్టివిటీస్. సమాజం మెప్పు కోసం కాకుండా వ్యూయర్స్ మొఖమ్మీద చిరునవ్వు కోసమే వీరి కంటెంట్ ఉంటుంది.





## స్కైలాబ్.. మానవ సంబంధాలను ఏకం చేసిన ఉపగ్రహం సమీరా సంతోషం

మంజ్రీ వార్దే పెద్దగా బయట కనిపించే వ్యక్తి కాదు. కానీ కొవిడ్-19 తనలోని కొత్త కోణాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. సమీరాకు షూట్స్ లేవు. మంజ్రీకి వేరే పనులు లేవు. ఇంట్లో ఇద్దరూ ఖాళీగా టీవీలో సీరియల్స్ చూసుకుంటూ ఎన్నిరోజులు కూర్చుంటారు.? అందుకే అత్తను డ్యాన్సు చేయమని సమీరా కోరింది. ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఈ వయసులో అద్భుతమైన డ్యాన్స్ చేసి అదరగొట్టింది మంజ్రీ. కొత్త అంశాల పట్ల ఆమెకు ఆసక్తి ఎక్కువట. అప్పట్లో ఈ వీడియోతో ఇంటర్నెట్ సంచలనంగా మారిపోయింది. ఒక్క వీడియోతో 1,00,000 ఫాలోవర్లు వచ్చారు. సమీరా ఆనందంతో ఉప్పొంగిపోయింది.

## వ్యక్తిత్వాలు వేరైనా..

సమీరా.. మంజ్రీ వ్యక్తిత్వాలు భిన్నమైనవి. మంజ్రీకి స్పైసీ ఫుడ్ అంటే ఇష్టం. సమీరాకు అది నచ్చదు. మంజ్రీ లౌడ్ సంగీతాన్ని ఇష్టపడుతుంది. సమీరా శాంతమైన రాగాలను కోరుకుంటుంది. మంజ్రీ రంగు రంగుల దుస్తులు ధరిస్తే.. సమీరా మోనోక్రోమ్‌ను ఎంచుకుంటుంది. కానీ ఈ వ్యతిరేకతలను అధిగమించి వారి బంధం కొనసాగుతుంది. ఒకరి ఇష్టాలను మరొకరు గౌరవిస్తారు. 60 ఏళ్ల వయసులో మోడలింగ్ ప్రారంభించిన మంజ్రీ.. స్త్రీ స్వాతంత్ర్యం.. ప్రసావనంతర డిప్రెషన్ వంటి అంశాలపై గట్టిగా నిలబడ్డ సమీరా.. ఒకరికొకరు ధైర్యంగా ఉంటూ ఐక్యతను చాటుతున్నారు.

## నీకు నేను.. నాకు నువ్వూ..

ఇంటికొచ్చిన అతిథులకు సమీరా వంట చేసిపెట్టదు. చాక్లెట్.. ఆల్మండ్ ప్రాలిన్ డిసర్ట్‌ను మాత్రం వడ్డిస్తుంది. ఎందుకంటే ఆమెకు వంట చేయడం పెద్దగా రాదు. మంజ్రీ తనను అర్థం చేసుకొని అన్నీ తానే చేసిపెడుతుంది. "పెళ్లయ్యాక వంట రాదా.. అమ్మాయిలు వంట చేయపోతే ఎలా" అని ఎప్పుడూ అనలేదు. "ఇష్టమైతే చేయొచ్చు.. లేకపోతే లేదు" అని అంటుంది మంజ్రీ. ఒకరికొకరు పరస్పర సహకారంతో ముందుకు వెళ్తున్నారు. ఒకరి బలహీనతను మరొకరు అర్థం చేసుకుంటారు. "స్త్రీ జనోద్ధరణ అనేది స్పీచులిస్తే జరగదనీ.. అది ముందు మన ఇంటి నుంచే మొదలవ్వాలని" ఇద్దరూ అంటున్నారు.

## మనం మనలా ఉండాలి..

ప్రసవానంతరం సమీరా ఆత్మ విశ్వాసం కోల్పోయింది. బరువు విపరీతంగా పెరిగింది. సమాజం ఆమె గురించి రకరకాలుగా మాట్లాడింది. ఆమె డిప్రెషన్లోకి వెళ్లిపోయింది. అప్పుడు మంజ్రీయే సమీరాకు ధైర్యం చెప్పింది. "ఇది తాత్కాలికం. మనం సమాజం ఆశించే రూపంలో ఉండాల్సిన అవసరం లేదు. ఆత్మ విశ్వాసం ఒక్కటే మనల్ని ముందుకు నడిపిస్తుంది" అని వెన్నుతట్టి ప్రోత్సహించింది. ఇప్పుడు వీళ్లిద్దరూ గోవాలోని తమ ఇంట్లో ప్రకృతి మధ్యన ఒకరికొకరు సలహాలిస్తూ గడుపుతున్నారు. కొత్త కొత్త కంటెంట్ ఇస్తూ స్త్రీ స్వత్రంత్ర్యం.. ఆత్మవిశ్వాసం సందేశాన్నిస్తూ అత్తా కోడళ్లకు సరికొత్త అర్థాన్ని చెప్తున్నారు.




## ఓటీటీకి వచ్చేసిన.. బసిల్ జోసెఫ్

# వెరైటీ డార్క్ కామెడీ థ్రిల్లర్! ఎలా ఉందంటే



సరిగ్గా నెల రోజుల క్రితం మలయాళంలో థియేటర్లలో విడుదలై మిక్సడ్ టాక్ తెచ్చుకుని రూ.20 కోట్లు కలెక్ట్ చేసిన డార్క్ కామెడీ థ్రిల్లర్ చిత్రం మరణ మాస్ వరుస హిట్ చిత్రాలతో దూసుకుపోతున్న బసిల్ జోసెఫ్ హీరో. ఇప్పటికే ఈ సంవత్సరం ప్రవింకూడు షప్పు పొన్‌మ్యాన్ వంటి రెండు వైవిధ్యభరిత చిత్రాలతో మెప్పించిన బసిల్ జోసెఫ్ ఈ చిత్రంలో మరో కొత్త పాత్రలో కనిపించడం విశేషం. ఇప్పుడు ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది.మలయాళ అగ్ర హీరో టొవినో థామస్ నిర్మించిన ఈ మూవీలో రాజేష్ మాధవన్, అనిష్మా అనిల్ కుమార్, సురేష్ కృష్ణ, సిజు సన్నీ, బాబు ఆంటోని కీలక పాత్రల్లో నటించగా శివప్రసాద్ దర్శకత్వం వహించాడు. ఇక కథ విషయానికి వస్తే.. కేరళలోని ఓ విలేజ్‌లో ఓ వ్యక్తి ఊర్లో వయసు మళ్లిన వారిని చంపి వారి నోట్లో అరటి పండు పెట్టి వదిలేసి పోతుంటాడు. దీంతో ఆ ఊర్లో భయాందోళనలు ఉంటాయి. మరోవైపు పోలీసులు హంతకుడి కోసం వెతికే పనిలో ఉంటూ అతనికి బనానా కిల్లర్ అని పేరు పెపడతారు. మరోవైపు హీరో (లూక్) చేసే పనుల వల్ల ఆ ఊరు జనం విసుగు చెంది తలా కొంత డబ్బు జమ చేసి లూక్‌ను విదేశాలకు పంపాలని అన్ని సిద్ధం చేసి ఫ్లైట్ టికెట్ సైతం బుక్ చేసి ఉంచుతారు. అదే సమయంలో లూక్‌కు లవర్ బ్రేకప్ చెబుతుంది. అయితే ఓ రాత్రి లుక్ లవర్ బస్సులో వెళ్తుండగా ఓ కొంటె వృద్ధుడు అసభ్యంగా ప్రవర్తించగా తన దగ్గర ఉన్న పెప్పర్ స్ప్రే చేస్తుంది. దాంతో ఆ ముసలి వ్యక్తి మరణిస్తాడు. ఆ సమయంలో బస్సులో డ్రైవర్, కండక్టర్‌తో పాటు అసలు సీరియల్ కిల్లర్ కూడా ఉంటాడు. కాసేపటికి లూక్ ఆ బస్సులోకి వస్తాడు. వారంతా కలిసి డెడ్ బాడీని ఎవరికి తెలియక ముందే అక్కడి నుంచి మాయం చేయాలని స్మశానికి తీసుకెళతారు. కానీ అక్కడ చనిపోయిన ముసలి వ్యక్తి తన చిన్నప్పుడు తప్పిపోయిన తండ్రి అని బస్సు కండక్టర్ గుర్తించి అక్కడ పూడ్చడానికి ఒప్పుకోడు. తిరిగి మరో ప్రాంతానికి బయలుదేరుతారు. కానీ నిమిషనిమిషానికి పరిస్థితులు చేజారుతుండడంతో అసలు సీరియల్ కిల్లర్ బస్సులోనే ఉన్నాడని గుర్తించే సమయానికి ఆ కిల్లర్ ఆ డెడ్‌బాడీతో వారికి చెప్పకుండా వెళ్లిపోతాడు. ఆ డెడ్ బాడీకి హీరో షర్టు ఉండడంతో ఎక్కడ దొరికిపోతామోనని ఆ కిల్లర్ కోసం వెతుకుతుంటారు, మరోవైపు హీరోనే కిల్లర్ అంటూ ప్రకటించి పట్టిస్తే 10 లక్షలు ఇస్తామంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో చాలామంది హీరో కోసం వెతుకుతూ ఉంటారు. ఈక్రమంలో హీరో గ్యాంగ్ సీరియల్ కిల్లర్‌ను పట్టుకుందా, ఆ కిల్లర్ డెడ్‌బాడీని ఎందుకు కిడ్నాప్ చేశాడు, పోలీసులు ఏం చేశారనే ఆసక్తికరమైన కథకథనాలతో సాగుతుంది. సినిమాలో ఎక్కడా అసభ్యత, అశ్లీలత ఎక్కడా లేవు ఇంటిల్లిపాది హాయిగా కలిసి చూసేయవచ్చు. ఓ ఐదారు పాత్రల చుట్టూనే సినిమా తిరుగుతూ ఆకట్టుకుంటుంది. అక్కడక్కడ బాగా లాగ్ చేసినా ఓ వైరైటీ సినిమా చూసిన ఫీలింగ్ ప్రతి ఒక్కరికీ వస్తుంది. అయితే.. చాలామందికి సినిమా ఎక్కడ కష్టమే. మలయాళీలకు తగ్గట్టుగా వారికి నచ్చేవిధంగా, అక్కడి సామాజిక పరిస్తితులపై అవగాహన ఉన్నవారికి సినిమా బాగా అర్ధమయ్యే అవకాశాలు ఉంటాయి. ముఖ్యంగా పోలీసాఫీసర్ ఇంట్రడక్షన్ సీన్‌లో ఓ లెవల్‌లో బిల్డప్ ఇచ్చి చివరకు తన కుక్క తప్పిపోయిందని ఏడ్చే సీన్ సినిమాకే హైలెట్. ఇక హీరో, విలన్, పోలీస్ ఆఫీసర్ల క్యారెక్టర్ల ఎంపిక కూడా అలానే ఉంటుంది. సునిశిత హాస్యం ఉంటూనే దాని వెనకాల మరెవరినో రోస్టింగ్ చేసినట్లు ఉంటుంది. ఈ సినిమా ఇప్పుడు సోనీ లివ్ ఓటీటీలో మలయాళంతో పాటు తెలుగు ఇతర దక్షిణాది భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. కాస్త డిఫరెంట్ సినిమా చూడాలనుకునే వారు ఈ వెకెండ్ మీ వాచ్ లిస్టులో ఈ ఈ మరణ మాస్ చిత్రం పెట్టుకోవచ్చు.




# మేం ఫోకస్ చేస్తే మాకు పోటీ ఎవరు.? సీనియర్ హీరోయిన్లు దండయాత్ర..





గ్యాప్ ఇచ్చాం కదా అని మ్యాప్‌లో కనబడకుండా పోతాం అనుకుంటున్నారేమో..? ఒక్కసారి మేం ఫోకస్ చేస్తే మాకు పోటీ ఇచ్చేదెవరు.. ఎదురు నిలబడేదెవరు అంటున్నారు సీనియర్ హీరోయిన్లు. వాళ్లు అంటున్నారని కాదు గానీ.. నిజంగానే సీనియర్స్ అంతా టాలీవుడ్‌పై మూకుమ్మడి దండయాత్ర చేస్తున్నారు. మరి వాళ్ల కాన్ఫిడెన్స్ ఏంటో ఎక్స్‌క్లూజివ్‌గా చూద్దామా..? సీనియర్ హీరోయిన్లంతా మరోసారి తమ తడాఖా చూపించడానికి రెడీగా ఉన్నారు. కాస్త గ్యాప్ ఇచ్చినట్లే కనిపిస్తున్నారు గానీ ఒక్కొక్కరి ప్లానింగ్ మాత్రం నెక్స్ట్ లెవల్‌లో ఉంది. పుష్ప 2 తర్వాత చిన్న బ్రేక్ ఇచ్చిన రష్మిక.. గాళ్ ఫ్రెండ్, రెయిన్ బో లాంటి ఫీమేల్ సెంట్రిక్ లతో రానున్నారు. వీటితో పాటు విజయ్ దేవరకొండతో ఓ చేయనున్నట్లు తెలుస్తుంది. సమంత సైతం చాలా రోజుల తర్వాత టాలీవుడ్‌పై ఫోకస్ పెంచేసారు. నిర్మాతగా చేసిన తొలి శుభం మొన్న మే 9న విడుదలైంది. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగానే తెలుగులో ఇకపై గ్యాప్ లేకుండా నటిస్తానన్నారు స్యామ్. కథల కోసం చూస్తున్నట్లు తెలిపారు. సొంత ప్రొడక్షన్‌లో చేస్తున్న మా ఇంటి బంగారం షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది. నయనతార రేసులో లేనట్లే కనిపిస్తారు గానీ ఈమె వస్తే మిగిలిన హీరోయిన్స్ అంతా సైడ్ ఇవ్వాల్సిందే. చిరంజీవి, అనిల్ రావిపూడి లో ఈమె హీరోయిన్‌గా నటిస్తున్నారు.. ఈ కోసం 15 కోట్ల వరకు పారితోషికం అందుకుంటున్నారని తెలుస్తుంది. ఇదే చెప్తుంది నయన్ రేంజ్ ఏంటనేది..? రెండేళ్లకో చేసినా నయనతార క్రేజ్ అలా ఉంటుంది మరి. త్రిష కూడా తెలుగులో బిజీగానే ఉన్నారు. చిరంజీవి విశ్వంభరలో హీరోయిన్‌గా నటిస్తున్నారు ఈ బ్యూటీ. దాంతో పాటు మరో కోసం చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే దీనిపై పూర్తి క్లారిటీ రానుంది. ఇక మృణాళ్ ఠాకూర్ కాస్త గ్యాప్ తీసుకుని అల్లు అర్జున్ ఫైనల్ చేసారు. వీళ్ళతో పాటు అనుష్క ఘాటీతో కమ్ బ్యాక్ ఇవ్వనున్నారు. మొత్తానికి సీనియర్ హీరోయిన్స్ అంతా సాలిడ్ కమ్ బ్యాక్ ప్లాన్ చేస్తున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332